ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేషిస్తూ మీస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి

➢ 2వ పేజీలో..

SUNDAY 17TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 60 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 17 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 60 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పెట్రో ధరల పెంపు..
# ప్రజల నెత్తిన పిడుగు

- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్



హైదరాబాద్,మే16 పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు

➢ మిగతా 2వ పేజీలో..



# నీట్ పేపర్ లీక్ వ్యవహారం

- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్

న్యూఢిల్లీ,మే 16: సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను

➢ మిగతా 2వ పేజీలో..

## సిబిఎస్ఇ లాంగ్వేజీ
# విధానంలో మార్పులు

- త్రిభాషా సూత్రం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు
- ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన సిలబస్‌కు లోబడి మార్పు




న్యూఢిల్లీ,మే16 దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో లాంగ్వేజ్ విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు

➢ మిగతా 2వ పేజీలో..

# బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

- పోలీస్ సంక్షేమ బోర్డు రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- బెంగాల్ సిఎం సువేందు అధికారి వెల్లడి



కోల్‌కతా,మే16 పశ్చిమబెంగాల్ ను గత పాలకుల ఇష్టానుసారం పాలించే వారని , ఇప్పుడు ఆ స్థానే చట్టబద్ధ పాలనను రాష్ట్రంలో తీసుసు వచ్చామని ముఖ్యమంత్రి సువేందు అధికారి అన్నారు. సీఎంగా పగ్గాలు చేపట్టిన తర్వాత దక్షిణ 24 పరగణాల జిల్లాలోని డైమండ్ హార్బర్‌లో తొలిసారి పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మీటింగ్‌లో శనివారంనాడు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ సంక్షేమ బోర్డును రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. పోలీసు సంక్షేమ బోర్డు ఒక రాజకీయ పార్టీకి 'బ్రాంచ్ ఆర్గనైజేషన్'గా మారినందునే దీనిని రద్దు చేస్తున్నామని తెలిపారు. 'ఒక మంచి ఉద్దేశంతో పోలీసు సంక్షేమ బోర్డు ఏర్పాటయింది. అయితే చివరికి అది పార్టీ అనుబంధ సంస్థగా మారిపోయింది. అది పోలీసు సంక్షేమానికి ఉపయోగపడిందా లేదా అనేది నాకు తెలియదు. కానీ, అక్రమపద్ధతిలో ఉద్యోగాల ఎక్స్‌టెన్స్‌కు

➢ మిగతా 2వ పేజీలో..




# మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

- నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి.. మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్,మే16 ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను

➢ మిగతా 2వ పేజీలో..

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం
- సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు



న్యూఢిల్లీ,మే16 సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వ హించారు. నెదర్లాండ్స్ నాయక త్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ

➢ మిగతా 2వ పేజీలో..

## నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

➢ మొదటి పేజి తరువాయి

సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

## పెట్రో ధరల పెంపు..ప్రజల నెత్తిన పిడుగు

ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## నీట్ పేపర్ లీక్ వ్యవహారం

తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్సిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు

అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందింది. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

## నాకూ ఓ మంత్రి పదవి ఇవ్వండి

- **రాహుల్‌ను కోరిని పరిగి ఎమ్మెల్యే**

న్యూఢిల్లీ,మే16 లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిసినట్లు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కేబినెట్‌లో తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కేబినెట్‌లో మూడు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయని.. రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని రామ్మోహన్ రెడ్డి చెప్పారు. గతంలో రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తోందని.. బూత్ స్థాయి నుంచి తాను పని చేసినట్లు గుర్తు చేశారు. నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని.. పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రి పదవి కోసం రాహుల్ గాంధీకి వినతి సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చేలా రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిబిఎస్ఇ లాంగ్వేజీ విధానంలో మార్పులు

చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి.

మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్ఈ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఖీ3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

## బెంగాల్లో ఇక చట్టబద్ధమైన పాలన

మార్గంగా మారింది. కొందరు వ్యక్తిగతంగా లబ్ధిపొందారు. అందుకే ఆ బోర్డును ఇవాళ రద్దుచేస్తున్నాం' అని సువేందు చెప్పారు. పోలీసు సంస్కరణలకు అవసరమైన కొత్త విధివిధానాలను మూడు నెలల్లో రూపొందించేందుకు చీఫ్ సెక్రటరీ సారథ్యంలో అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. పోలీసులు వేధింపులకు పాల్పడితే సాధారణ పౌరుడు సైతం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చని, చట్టం అందరికీ సమానమని సువేందు అన్నారు. ఈ-రిక్షాలు, అటోరిక్షా డ్రైవర్లు, హాకర్ల నుంచి ఒక వర్గం పోలీసులు కానీ, స్థానిక గ్రూపులు కానీ డబ్బులు వసూలు చేస్తుంటే ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సుంకాల పేరుతో సొమ్ములు వసూలు చేయడం కానీ, రోడ్లపై వాహనాలు నిలిపివేయడం కానీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఇదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఉన్న పోలీసు అధికారులపై దాడులు జరిగితే సహించేది లేదని, ఇందుకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల విధ్వంసానికి ఎవరు పాల్పడినా వారి వ్యక్తిగత సేవింగ్స్‌ను నష్టపరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## నేడు బిజెపి డప్పుడు కళాకారుల ప్రదర్శన

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ వెల్లడి

విజయవాడ,మే16 దళితుల ఆత్మగౌరవ గుండె చప్పుడు పేరుతో బీజేపీ వినూత్న కార్యక్రమం చేపట్టిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మే 17 ఆదివారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం సాక్షిగా డప్పు కళాకారులతో భారీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. డప్పు ద్వారా ఆధ్యాత్మిక, సంగీత, ప్రచార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. డప్పు వాయిద్యానికే జీవితాలను అంకితం చేసిన వారు ఉన్నారని గుర్తుచేశారు. మేల్కొలిపే ఈ డప్పును ఓ దళితుడు మోగిస్తారని.. ఆ తరువాత ఇతర వాయిద్యాలు ప్రారంభమవుతాయని చెప్పారు. బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు పనతాల సురేశ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుల కోసం ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారి బతుకుల్లో వెలుగులు ఇచ్చేలా వారి సంక్షేమం కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు.

భారత రాజ్యాంగం ద్వారా అందరకీ సమాన ప్రాధాన్యం ఇచ్చిన అంబేద్కర్ నడయాడిన ప్రాంతాలను ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని మాధవ్ చెప్పారు. విజయవాడలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేశారని అందరూ అనుకుంటారని.. అది నిజం కాదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం రూ.430 కోట్లు కేటాయించి నిర్మాణం చేసిందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేలా రేపు(ఆదివారం) డప్పు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయన్నారు. 'చదవండి.. సమీకరించండి.. పోరాడండి అని అంబేద్కర్ చెప్పారు. చదువు ద్వారా సమాజంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు' అని గుర్తుచేశారు. రేపు పెద్ద ఎత్తున జరిగే ఈ ప్రదర్శనలో మంత్రి సత్యకుమార్, కూటమి నాయకులు పాల్గొంటారని మాధవ్ తెలిపారు. డప్పు కళాకారులకు చేయూతనివ్వాలని.. ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని కులాల వారికి ఆలయాల్లో సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయ వ్యవస్థలో అన్నివర్గాల వారి పాత్ర ఉంటుందని తెలిపారు. డప్పు కళాకారులు ప్రతి ఉత్సవంలో కీలకంగా పని చేస్తారన్నారు. రేపు జరిగే భారీ ప్రదర్శన సరికొత్త చరిత్రకు నాంది పలుకుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

### లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి

### నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి

హైదరాబాద్,మే16 పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

## భూ వివాదంలో ఇరు వర్గాల ఘర్షణ

### కర్రలు, కత్తులతో దాడులతో పలువురికి గాయాలు

వరంగల్,మే16 వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్యతండా పరిధిలోని మ్రి తండాలో ఇరువర్గాల మధ్య ఘర్షణ కలకలం రేపింది. గ్రామానికి చెందిన రమావత్ గ్యాస్య, రమావత్ రేఖ్య మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న భూవివాదం నేపథ్యంలో శుక్రవారం రాత్రి కర్రలు, కత్తులతో దాడులు చేసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనలో రమావత్ గ్యాస్య, రమావత్ రేఖ్యతో పాటు కిరణ్, రాజేందర్, నవీన్, జీవన్ సహా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘర్షణ గురించి సమాచారం అందుకున్న రాయపర్తి పోలీసులు ఘటనాస్థలికి చేరుకు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘర్షణకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## కాకినాడ జిల్లాలో ఘోర ప్రమాదం

- **రోడ్డు దాటుతున్న కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్**
- **ప్రమాదంలో నలుగురు మహిళా కూలీల దుర్మరణం**
- **ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటి సిఎం**

కాకినాడ,మే16 జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోవూరు బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు ఉపాధి హామీ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డు దాటుతున్న కూలీలను.. టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి హామీ పనుల నిమిత్తం కూలీలు రోడ్డు దాటుతున్నారు. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన ఓ టిప్పర్ లారీ వారిపైకి దూసుకెళ్లింది. లారీ వేగాన్ని నియంత్రించలేకపోవడంతోనే ఈ ఘోర ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చనిపోయిన కూలీలు.. సత్యవతి, కృష్ణమ్మ, చిట్టెమ్మ, అన్నవరంగా గుర్తించారు. వీరంతా స్థానిక చీడిగ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (ఉఉఊ)కి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో మృతుల గ్రామాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తున్న నలుగురు మహిళా కూలీలు ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి నారాయణ స్థానిక అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి లోటు రాకుండా, తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా యంత్రాంగాన్ని, వైద్య అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి నారాయణ భరోసా ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా ఉపాధి హామీ శ్రామికులు మృతి చెందడం బాధాకరమని అన్నారు. చీడిగ గ్రామానికి చెందిన ఆరుగురు మహిళా శ్రామికులు రోడ్డు దాటుతుండగా టిప్పర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు చెప్పారని డిప్యూటీ సీఎం తెలిపారు. పని ప్రదేశంలో ఇలాంటి విషాదకర ఘటన జరగడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్లు వెల్లడించారు. బాధితులు పూర్తిగా కోలుకునే వరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చెప్పారు. మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పెంచిన పరిహారం రూ.4 లక్షలను త్వరితగతిన అందజేస్తామని తెలిపారు. లాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.2 లక్షల సహాయంతో పాటు పీఎం సురక్ష యోజన, పీఎం జీవన్ జ్యోతి యోజన కింద లభించే బీమా మొత్తాన్ని కూడా అందిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రహదారుల పక్కన జరుగుతున్న ఉపాధి పనుల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, బైపాస్ రోడ్లు, ట్రాఫిక్ అధికంగా ఉండే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

## రైతు సమస్యలపై అదే నిర్లక్ష్యం

### ధాన్యం సేకరణలో పూర్తి వైఫల్యం: వేముల

నిజామాబాద్,మే16: ధాన్యం కొనుగోళ్లు, తరలింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మయ్యిందని మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. సిఎం రేవంత్ సమీక్షించినా పరిస్థితిలో మార్పు లేదన్నారు. మక్కులు, వరి ధన్యం కొనుగోలు చేసి, సకాలంలో తరలించకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు ప్రతి వర్గానికి ఆకర్షణీయమైన హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చా క రైతులు, వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులను ఇలా అందరినీ మోసం చేసిందని మండిపడ్డారు. జొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి, రైతులకు మద్దతు కల్పించాలని డిమాండ్ చేసారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా మం÷-తరులకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులను పట్టించుకోని కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతు భరోసా పేరుతో ఏడాదికి రూ. 15 వేల సాయం, కౌలు రైతులకు ఆర్థిక భరోసా, వరికి బోనస్, ప్రతి పంటకు మద్దతు ధర, రైతుబీమా కొనసాగింపు, వృద్ధులకు పింఛన్ల పెంపు, మహిళలకు భరోసా, నిరు ద్యోగులకు ఉపాధి అవకాశాలు అంటూ అనేక హామీలు ఇచ్చిందని గు ర్తుచేశారు. కానీ నేడు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదన్నారు.వృద్ధులకు భరోసా అందడం లేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు కనిపించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు.

## విమానయాన సంస్థలకు భారీ ఊరట

ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ తగ్గింపు

న్యూఢిల్లీ,మే16 విమానయాన సంస్థలకు భారీ ఊరట కలిగిస్తూ ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ పై వ్యాట్ ను భారీగా తగ్గించింది. ఏటీఎఫ్‌పై ప్రస్తుతం ఉన్న వ్యాట్‌ను 25 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. విమానాలు నడిపేందుకు జెట్ ఇంజన్లలో ఏటీఎఫ్ వినియోగిస్తున్నారు. వ్యాట్ తగ్గింపునకు ఢిల్లీ సర్కార్ తాజా నిర్ణయంతో ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాయాశ్రంలో ఇంధనం కొనుగోలు చేసే విమానయాన సంస్థలు తక్కువ ధరలను చెల్లించే వీలుంటుంది. 'ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 25 శాతం నంచి 7 శాతానికి తగ్గించాలని ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ఎయిర్‌లైన్స్‌కు, సాధారణ ప్రయాణికులకు లబ్ది చేకూరుతుంది' అని ఒక అధికార ప్రకటన విడుదల చేశారు. దీనికి ఒకరోజు ముందు మహారాష్ట్ర ప్రభుత్వం సైతం ఏటీఎఫ్‌పై వ్యాట్‌ను 18 శాతం నుంచి 7 శాతానికి తగ్గించింది. మే 15వ తేదీ నుంచి ఆరు నెలల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

# జీఓ విడుదలపై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పెద్దపల్లి/, అక్షరం ప్రతినిధి (మే 16:)

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేసిన సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో తెలంగాణ ఉద్యమకారులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేసిన అనంతరం అమరవీరులకు నివాళి అర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలు, త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి జీఓ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్టనష్టాలను భరించిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఆనందదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణ రావు , మక్కన్ సింగ్ , ఎంపీ వంశీ ల నాయకత్వంలో ఈ ప్రాంత నిజమైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన హామీలను అమలు చేసి, ఉద్యమకారుల కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులుఉనాయకురాలు దబ్బేటి చంద్రకళ, కందుల సదాశివ, ముల్ల మల్లేష్,అశోక్ పటేల్, ధనుంజయ, కేశవ రెడ్డి, ఉప్పల శ్రీనివాస్, మాదాల పోచాలు, మండ భాస్కర్ యాదవ్, ఎన్. రామస్వామి, కాల్వల తిరుపతి, తుమ్మల నంబరావు, రౌతు సందీప్, రూపా ఠాకూర్ సింగ్, లలిత ఠాకూర్ సింగ్, ప్రేమలత, చాట్ ఇనార్సమ్మ, ఎం.డి ఖాదా బేగం, పి. చంటమ్మ, జి. గీత, రామ లక్ష్మమ్మ, నెల్లమ్మ, పద్మ, స్నేహ, మల్లమ్మ, ఎన్. శకుంతల, గడ్డం లక్ష్మి, తుమ్మల జ్యోతి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడిపై రైతులకు శాస్త్రవేత్తల సూచనలు



రామగిరి/పెద్దపల్లి జిల్లా, మే 16 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేండ్ల శారద అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఓదెల సంపత్ మాట్లాడుతూ వానాకాలంలో రైతులు బోనస్ ఇచ్చే సన్న రకాల వరి విత్తనాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, కెఎన్ఎం-1638, జేజీఎల్-1798, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్, డబ్ల్యూజీఎల్-962, డబ్ల్యూజీఎల్-44 వంటి రకాలను సాగు చేయాలని సూచించారు.రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా ప్రకృతిని సంరక్షించాలని సూచించారు.అలాగే వరి పంటతో పాటు ఆయిల్ ఫామ్ వంటి ఇతర పంటలను సాగు చేయడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ అరవింద్, రైతులు పాల్గొన్నారు.

## చలివేంద్రం కూల్చివేతపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- మాజీ సర్పంచ్ లావణ్య నాగరాజ్ డిమాండ్



రామగిరి/పెద్దపల్లి జిల్లా, మే 16 (అక్షరం న్యూస్):

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు లారీతో కూల్చివేశారని జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త రామగిరి లావణ్య నాగరాజ్ ఆరోపించారు. ప్రజల సేవ కోసం స్వంత ఖర్చులతో నిర్మించిన చలివేంద్రాన్ని రాజకీయ కక్షతో ధ్వంసం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.చలివేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు, షెడ్, నీటి డ్రమ్ములను పూర్తిగా ధ్వంసం చేశారని తెలిపారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాన్ని అడ్డుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.ఘటనపై పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టినప్పటికీ, దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లావణ్య నాగరాజు డిమాండ్ చేశారు. అలాగే లారీ యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఘటనకు పాల్పడిన వారిని కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని కోరారు.ఈ ఘటనపై గ్రామస్తులు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం గోపాలపల్లి తండావాసి భూక్య అంజి కి ముఖ్య మంత్రి సహాయ నిధి రు, 27500 వేల రూపాయల విలువ గల చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,యెల్ల బాల్ రెడ్డీ,గోపాల్ పల్లి సర్పంచ్ సునీత గురుబాబు ఆధ్వర్యంలో లబ్ధిదారుకు శనివారం అందచేసారు. ఈ సందర్బంగా బాల్ రెడ్డీ మాట్లాడుతూనిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని అన్నారు.తీవ్ర అనారోగ్య సమస్యలు, ప్రమాదాల బారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు నైపుణ్యం

# వెలికి తీసేందుకే ఈ కార్యక్రమం ఎంఈఓ



ఓదెల/పెద్దపల్లి మే 16(అక్షరం న్యూస్)

వేసవి సెలవుల్లో విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకే ఈ కార్యక్రమం ఎంఈఓ వై రమేష్ఓదెల మండలంలోని వివిధ పాఠశాలలో వేసవి శిబిరాలు నిర్వహించారు ఈ కార్యక్రమం పోత్కపల్లి పి ఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో మరియు ఇతర పాఠశాలలో వేసవి శిబిరాలను ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని అధికారులు శనివారం సందర్శించారు ఈనెల 12 నుండి విద్యార్థులకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మెగా డాన్స్ క్రాఫ్ట్ డిజిటల్ లెర్నింగ్ కాలీ గ్రాఫిలలో శిక్షణ ఇస్తున్నారు ఈ సందర్భంగా ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో కాలి గా ఉండకుండా ప్రభుత్వం. ఈ కార్యక్రమం



నిర్వహించడం జరిగిందని శిబిరాల్లో ప్రధానంగా క్రీడలు వ్యాయామం యోగ కరాటే స్కిటింగ్ స్విమ్మింగ్ క్రికెట్ మరియు ఇతర ఆటలు కలల సృజనాత్మకత చిత్రలేఖనం డ్రాయింగ్ నృత్యం డాన్స్ సంగీతం క్రాఫ్ట్ వర్క్బ మరియు వ్యక్తిగత నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ వ్యక్తిగత వికాసం పబ్లిక్ స్పీకింగ్. జ్ఞానార్జన వేద గణితం రోబోటిక్ కోడింగ్ మరియు పుస్తక పఠనం సందర్భోసిత ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు విద్యార్థులు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని మీ నైపుణ్యతను పెంచుకోవాలని కోరారువిద్యార్థులు మంచి నైపుణ్యత కలిగి ఉండాలని ప్రతి ఒక్కదానిపై అవగాహన ఎంతో అవసరం అని అన్నిటిని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ తో పాటు ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణ మరియు సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేయాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల తనిఖీ




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్,/మే -16(అక్షరం న్యూస్ )

కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆన్ లోడ్ చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలను వాహనాల ద్వారా మిల్లులకు, గోదాంలకు తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శనివారం ముస్తాబాద్ మండలం అవునూర్, గూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, బందనకల్ లోని రత్నవి రైస్ మిల్, నామాపూర్ లోని శ్రీ ధనలక్ష్మి రైస్ మిల్, ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు, గోదాంలకు తరలించిన ధాన్యం హమాలీల సంఖ్యను పెంచుకుని అన్ లోడింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు వేగంగా అన్ లోడ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అవసరం మేరకు వాహనాలు సమకూర్చాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.తనిఖీలో తహసీల్దార్ ఫారూఖ్, రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో లభించే స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్ ను వినియోగించుకోవాలి


- రాజన్న సిరిసిల్ల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ )

బీసీ స్టడీ సర్కిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ ), లైఫ్ స్కిల్స్ శిక్షణకు"ను 4 రోజులు వర్క్ షాప్ /ట్రైనింగ్ ఇవ్వబడునని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటన లో తెలిపారు . ఆధునిక టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న దానికి అనుగుణంగా విద్యార్థులు, యువకులు కూడా వారి నిత్య జీవితాల్లో టెక్నాలజీని నేర్చుకొని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగు పరుచుకోవాలని అన్నారు.,"మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ "సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందిఅని,. కావున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులు,యువకులు,నిరుద్యోగులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అందరు అర్హులు అని . దరఖాస్తు కొరకు బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలని మరిన్ని .వివరాలకు 08723223004.నెంబర్ ను సంప్రదించాలని కోరారు

## ఆరు బయట నిద్రించేవారు జాగ్రత్త బిబి ఎస్సై కోటేశ్వరరావు




మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మే17(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రజలకు స్థానిక పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు . ముఖ్యంగా మహిళలు మెడలో విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట పడుకోవద్దని హెచ్చరించారు. గాఢనిద్రలో ఉన్న సమయంలో దొంగలు వాటిని లాక్కెళ్లే ప్రమాదం ఉందని, ఆ క్రమంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారుగ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

## డెంగ్యూ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కె.మల్లిఖార్జున రా వు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 16:

డెంగ్యూ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కె.మల్లిఖార్జున్ రావు అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో డెంగ్యూ, చికున్ గున్యాను నిర్మూలిద్దాం... ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మిద్దాం.. అంటూ పీహెచ్సీ సిబ్బంది నిర్వహించిన ర్యాలీని డిఎం అండ్ హె చ్ ఓ కె.మల్లిఖార్జున్ రావు శనివారం ప్రారంభించారు. అనంతరం పిహెచ్సీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణ, నియంత్రణ, ఆరోగ్య జాగ్రత్తపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించడానికి వైద్య సిబ్బంది అంకిత భావంతో కృషి చేయాలని అన్నారు. ఇళ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, రాత్రి సమయంలో దోమ తెరలు ఉపయోగించాలని, జ్వరం, వణుకు, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రిని సంప్రదించాలని, స్వయంగా మందులు వాడకుండా వైద్యుల సూచన మేరకు మాత్రమే చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ కమలహాసన్, వైద్యాధికారి స్రవంతి, సూపర్వైజర్లు విష్ణువర్ధన్ రెడ్డి, సులోచన, సుజన, తో పాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆరు బయట నిద్రించేవారు జాగ్రత్త బిబి ఎస్సై రాజ్ కుమార్

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ మే17(అక్షరం న్యూస్ )



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ప్రజలకు స్థానిక పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రించే వారు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ రాజ్కుమార్ తెలిపారు . ముఖ్యంగా మహిళలు మెడలో విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట పడుకోవద్దని హెచ్చరించారు. గాఢనిద్రలో ఉన్న సమయంలో దొంగలు వాటిని లాక్కెళ్లే ప్రమాదం ఉందని, ఆ క్రమంలో ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా ఉంటుందని అన్నారుగ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 నంబర్కు సమాచారం అందించాలని కోరారు

## ట్రైనర్ రేష్మకు ఘన సన్మానం -- రాజాపూర్‌లో ముగిసిన కుట్టు శిక్షణ తొలి విడత

- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మహిళలకు ఉపాధి శిక్షణ



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 16 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మహిళల స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ మొదటి బ్యాచ్ విజయవంతంగా పూర్తైంది. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో గ్రామ మహిళలకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటి బ్యాచ్ ముగిసిన సందర్భంగా రాజాపూర్ గ్రామ సర్పంచ్ పుల్లెల భాగ్య కొమురయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఎంతో ఓపికతో, నైపుణ్యంతో కుట్టుపని నేర్పించిన ట్రైనర్ రేష్మను సర్పంచ్ దంపతులు మరియు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లెల భాగ్య కొమురయ్య మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఈ ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి బ్యాచ్‌లో శిక్షణ పొందిన మహిళలు ఇప్పుడు స్వయంగా కుట్టుపని చేస్తూ ఉపాధి పొందే స్థాయికి చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

- ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డీ

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -16(అక్షరం న్యూస్ )



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డీ డిమాండ్ చేశారు.శనివారం ఆ పార్టీ కార్యలయం లో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి పత్రిక సమావేశం ఏర్పటు చేసి మాట్లాడారు.భారత ప్రధాని మోదీ ప్రజలకు పొదుపు మంత్రం వల్లిస్తూనే మరో పక్క ప్రజలపై భారం మోపే విధంగా పెట్రోల్, డీజిల్ పై లీటరు రూ.3 పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కంపెనీలు ధరలు పెంచాయని ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పర్మిషన్ లేకుండా పెట్రోలియం కంపెనీలు ఎన్నడైనా రెట్లు పెంచాయా అని ప్రశ్నించారు. పెట్రోలు, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడిపై భారం పడే అవకాశం ఉందన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచే పరిస్థితి తెచ్చిందని ఆయన మండిపడ్డారు.పెంచిన పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి లేదంటే ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చెయ్యాలని బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు

దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారని,ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందన్నారు

రాబోయే కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్, శీల ప్రశాంత్, ఉచ్చిడి బాల్ రెడ్డీ ,తలారి నర్సయ్య , గురు బాబు,మామిండ్ల ఆంజనేయులు, తుపాకుల శ్రీనివాస్, సద్ది మధు తదితరులు పాల్గొన్నారు...

## కనగర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు

# జాప్యంపై రైతుల రాస్తారోకో రోడ్డుపై బైఠాయించారు

ఓదెల/ పెద్దపల్లి మే 16(అక్షరం న్యూస్)



ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై కనగర్తి గ్రామంలో అన్నదాత ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు. ఐకెపి మరియు సహకార సంఘం ద్వారా దాదాపు 20 25 రోజుల క్రితం ధాన్యం తీసుకవచ్చినా తూకం వేయడంలో నిర్వాహకులు ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు.కొనుగోలు, కేంద్రం నిర్వాహకులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీలు లేవని మిల్లుకు తరలించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రభుత్వం కొనడంలో నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటా అన్న నాయకులు ఇప్పుడు ఇటు మోకన రావడమే మానేశారని గత పది పదిహేను రోజుల నుండి కంటిమీద కునుకు లేకుండా సెంటర్ నిర్వాహకుల చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు వానకాలం సీజన్ వస్తుండడంతో కనీసం 50% వడ్లు కూడా పోలేదని అంతేకాకుండా రైతులను అనేక అవస్థలకు గురి చేస్తూ రైతులను ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రభుత్వాన్ని వచ్చిన తర్వాత ఏం సాధించిందని రైతులను అనేకమైనటువంటి ఇబ్బందులను పెడుతుందని మంచి సీజన్లో వెండి పత్తాలు దొరకక ఆగమయ్యమని అటు ఇటు చేసి ఎండకు ఎండి వానకు నాని పంట కోసి కొనుగోలు కేంద్రాల్లో పోస్తే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు సంచుల్లో ఎత్తిన ధాన్యం దినదినం బరువు తగ్గడంతో రైస్ మిల్లులలో కోతల విధించడం జరుగుతుందని అన్నారు ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి వెంటనే సంబంధించిన లారీలను సమకూర్చి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు కార్యక్రమంలో రైతులు మహిళా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అదనపు ఖర్చులను తగ్గించాలి

**జిఎంలు**

రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 16 అక్షరం న్యూస్ :




లక్ష్యాలను సాధించడానికి అదనపు ఖర్చులను తగ్గించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.శనివారం జిఎం కార్యాలయం నందు ఆర్.జి-3, ఏపీఏ ఏరియా విభాగధిపతులు, వివిధ గనుల అధికారులతో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా భద్రత, ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, సంక్షేమం, మొదలగు అంశాలపై అదనపు ఖర్చును తగ్గించడం పై చర్చించారు.ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రస్తుత స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని అన్ని గనుల, విభాగాల్లో వీలైనంతవరకు అదనపు ఖర్చులను తగ్గించడానికి ప్రణాళికలను రూపొందించుకొని, తగిన చర్యలను చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు బి.వి.సత్యనారాయణ, బండి సత్యనారాయణ, ఐ ఈ డిజియం బి.టి.మురళీకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, కె.జనార్ధన్, పర్యావరణ అధికారి రాజారెడ్డి, సివిల్ డీజీఎం రాజేంద్ర కుమార్, సిహెచ్ పి డీజీఎం కాశీ విశ్వేశ్వర రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్, ఐటీ డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ శ్రీ హర్ష, మేనేజర్లు పాపయ్య, సంపత్ కుమార్, యాదగిరి లతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 16:

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ మండల కార్యదర్శి కావటియాదగిరి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచినందుకు నిరసనగా మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై సిపిఐ ఆధ్వర్యంలో శనివారం రాస్తా రోకో నిర్వహించి, అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కందుకూరు మల్లేషం, పసుల డానేలు, తూడి శ్రీనివాస్, నాల్కపల్లి దావీదు, గొంగళ్ల వెంకటయ్య, గుండె సుధాకర్, గొంగళ్ల మహేందర్, సుద్దాల శ్రీకాంత్, ఆటో యూనియన్ నాయక బాలు అడ్డూరి శ్రీనివాస్, తాళ్లపల్లి మహేందర్, బైరపాక నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎం.డి మునీర్ ప్రథమ వర్ధంతి సభ



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 16/ అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలోని వీటి అబ్రహం గ్రౌండ్ వద్ద ఈనెల 25న అమరుడు, కమ్యూనిస్టు వాది, ప్రముఖ పాత్రికేయుడు కామ్రేడ్ ఎం.డి మునీర్ ప్రథమ వర్ధంతి గోడ ప్రతులను శనివారం ఏ.ఐ.టి.యూ.సి కార్యాలయంలో విడుదల చేసారు. నిర్ణయించడం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ . ఈ వర్ధంతి కార్యక్రమంలో అమరజీవి కామ్రేడ్ వీటి అబ్రహంకి, కామ్రేడ్ ఎండి మునీర్ లకి ఘనంగా నివాళులర్పిస్తూ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సభకు పాత మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయ మిత్రులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథులుగా వాసిరెడ్డి సీతారామయ్య తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శనం, ప్రముఖ అడ్వకేట్ ఎండి సందాని, గూడూరి ఆదిరెడ్డి, శటగోపం కిష్టయ్య, ఎండి అబ్బాస్, బర్ల సదానందం, ఊరకొండ రాజశేఖర్, ఎగ్గేటి రాజేశ్వరరావు, దొంతుల రాజ్యం, కలవల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్, ములకలపల్లి వెంకటేశ్వర్లు, సట్ల కొండయ్య, శివాజీ శ్రీనివాస్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16( అక్షరం న్యూస్)

ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ రాష్టశీ లోని వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడె లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి ఔష్ఘ్ఖ్యిఖజూజూ లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను మరియు వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అకౌంట్ హోల్డర్ అయిన సింగంశెట్టి సురేష్ , వయస్సు 32 సం: లు ను వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్.ఆర్.వి. ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్, ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు ,కానిస్టేబుల్స్ భాను మూర్తి , కృష్ణ ప్రసాద్, నాగేశ్వరావ్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సి.పి. సునీల్ దత్, ఐపీఎస్అభినందించారు.

## రాజ్యసభ సభ్యుడువేం నరేందర్ రెడ్డిని కలసిన జమాల్ షరీఫ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ (అక్షరంన్యూస్) మే 16 :

ముఖ్యమంత్రి సలహాదారులు,రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ మైనారిటీ విభాగం వైస్ చైర్మన్ మహమ్మద్ జమాల్ షరీఫ్ (అడ్వకేట్) హైదరాబాద్లోని ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ (అడ్వకేట్) మాట్లాడుతూ, తాను గత 32 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా, నిబద్ధతతో సేవలందిస్తున్నానని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీ, మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం తాను పని చేశానని చెప్పారు. పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వ నామినేటెడ్ పదవి తనకు ఇవ్వాలని కోరుతూ జమాల్ షరీఫ్ అడ్వకేట్ తన బయోడేటాను వేం నరేందర్ రెడ్డి ఎంపీ అందజేసి, తన పేరును సిఫారసు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అబ్దుల్ మన్నాన్, రహీమ్, బాబా తదితరులు పాల్గొన్నారు. లి

## గోశాల కు 10 వేలరూపాయల తో వరి గడ్డి అందించిన కౌన్సిలర్ నల్లమోతు శైలజ

- వేద పాట శాలలో అల్పాహారం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16( అక్షరం న్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ పదివేల రూపాయలతో శ్రీ భగవాన్ సత్యసాయి గోశాలకు వరిగడ్డిని అందించారు. అనంతరం పాసబోయిన వెంకట మధుసూదన్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని ఈనెల 29వ తారీకు యమునా పుష్కరాలకు వెళుతున్న వేద పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాఫా మురళీకృష్ణ మాట్లాడుతూ సేవే ముఖ్యంగా ప్రతి ఒక్కరు నడవాలని తద్వారా ఆమార్గంలోనే సమాజానికి ఉపయోగపడుతుందని సేవలందించి ప్రతి మనిషి హృదయంలో చెరగని ముద్ర వేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మనిషి తన సంపాదనలో కొంతమేరకైనా సేవలందించి సమాజంలో ప్రత్యేకంగా మిగిలిపోవాలని అన్నారు అనంతరం వేద పాఠశాల పండితులు దుర్భాకుల కుమార శర్మ అవధాని వేద మంత్రులతో దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు కన్యధారి హనుమాయమ్మ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# సిలిండర్ల అక్రమ నిల్వ ఉంచిన వారిపై చర్యలు తీసుకుంటాం..

- వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్లు ఉపయోగించటం చట్ట విరుద్ధం..
- అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ ఎస్ఎస్ సారంగపాణి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 వైరా ( అక్షరం న్యూస్)

వైరాలో శనివారం అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ వైరా డివిజన్ ఏఎస్ సారంగపాణి ఒక ప్రకటన విధులు చేశారు. ఇటీవల అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్ సరఫరాలో అంతరాయంకలగవచ్చనిప్రభుత్వం భావించి, రాష్ట్రవ్యాప్తంగా గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ల సరఫరాను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. గృహ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్నిచోట్ల గృహ వినియోగానికి మాత్రమే కేటాయించిన ఎల్పిజి సిలిండర్లను వాణిజ్య అవసరాలకు (హోటళ్ళు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ యూనిట్లు, ఇతర వ్యాపార సంస్థలు) ఉపయోగిస్తున్నట్లు సమాచారం అందుతోంది. ఈ విధమైన చర్యలు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, సాధారణ గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత ఏర్పడే పరిస్థితులను సృష్టిస్తాయి. గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్లు కేవలం ఇంటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. వాణిజ్య అవసరాలకు గృహ సిలిండర్లను ఉపయోగించడం చట్ట విరుద్ధం. ఈ విధంగా గృహ సిలిండర్లను వాణిజ్య వినియోగానికి మళ్లించడం అత్యావశ్యక వస్తువుల చట్టం మరియు సంబంధిత నియంత్రణ ఆదేశాల ప్రకారం నేరం. ఇటువంటి అక్రమ వినియోగం, నిల్వ, రవాణా లేదా విక్రయం చేసిన వారిపై సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం, క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకోబడతాయి. వైరా డివిజన్ పరిధిలో హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్, రోడ్డు పక్కన ఉన్న ఆహార దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడతాయి. అందువల్ల అన్ని వ్యాపార సంస్థలు అధికారికంగా అనుమతించిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వినియోగించాలి. ప్రజలు కూడా గృహ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్నట్లు గమనించినట్లయితే, సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నాము. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవు.

# అశ్వారావుపేట ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం..

- నిమ్స్లో రోగులను పరామర్శించి,
- రూ.5 లక్షల ఎల్ ఓసీ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

హైదరాబాద్: శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో ముందుండే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శనివారం హైదరాబాద్లోని ప్రముఖ వైద్య సంస్థ నిమ్స్ ఆసుపత్రిను సందర్శించిన ఆయన, అక్కడ చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున అందుతున్న వైద్య సహాయం, చికిత్సల పురోగతి, వైద్య సదుపాయాలపై వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన గట్టిగొర్ల మహాలక్ష్మమ్మ , చంద్రుగొండ మండలం అనంతారం తండాకు చెందిన బానోత్ దినేష్ కి అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన చెరొక రూ. 2.50 లక్షల చొప్పున మొత్తం రూ.5 లక్షల ఎల్ ఓసీ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఖరీదైన వైద్య చికిత్సలు పొందుతున్న ఈ కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

చెక్కులు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. పేద ప్రజలు డబ్బుల్లేక వైద్యం ఆపాల్సిన పరిస్థితి రాకూడదు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నాం" అని తెలిపారు. వైద్య చికిత్సల కోసం అవసరమైన సహాయం అందించడంలో ఎప్పుడూ వెనుకాడబోమని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య గారు, అన్నపురెడ్డిపల్లి మండలం బుచ్చన్నగూడెం గ్రామానికి చెందిన పామర్తి సుస్మిత , దమ్మపేట మండలం లచ్చాపురం దిబ్బగూడెం గ్రామానికి చెందిన గురింద గోపాలరావు ని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన పరీక్షలు మరియు చికిత్సలు ఆలస్యం కాకుండా చూడాలని వైద్యులను కోరారు.



రోగులతో మాట్లాడిన ఎమ్మెల్యే, "మీ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం, నేను మీకు అండగా ఉంటాం" అని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ఆప్యాయతతో పరామర్శించడం పట్ల రోగులు, వారి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులతో ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే, నియోజకవర్గం నుంచి వచ్చే పేద రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. అత్యవసర చికిత్సల విషయంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ ఓసీ వంటి ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వారికి సత్వర సహాయం అందించేందుకు అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి వైద్య అవసరం వచ్చినా వెంటనే స్పందించి సహాయం అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం

# ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం..

- శ్రీమతి సోనియా గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీ.వో ఆర్డి నంబర్ 679 ను జారీ చేసినందుకు, ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉద్యమకారుల చిరకాల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఉద్యమకారులంతా చాలా ఆనందంతో ఉన్నారు గాని, కమిటీ యొక్క విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని కాలయాపన చేయకుండా శ్రీకృష్ణ కమిటీ లాగా ఊరూ,ఊరూ వాడ,వాడ తిరిగి ఉద్యమకారులను, నాయకులను నేరుగా కలిసి గుర్తింపు కార్డులను జారీ చేసి తుది నివేదికను తయారుచేసి తక్కువ టైంలో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , గుంతేటి వీరభద్రం, వగడాల నరేందర్, బచ్చల పద్మాచారి, షేక్ అబ్బాస్, బత్తిన మధుగౌడ్, లింగనబోయిన సతీష్, కూరపాటి సుశీల , రవిచంద్ర చౌహాన్, బాలిన భాస్కర్ రెడ్డి, దరిపల్లి వీరబాబు,



మోత్కురి వేంకటేశ్వరా చారి,భుక్య శ్రీనివాస్ నాయక్,దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,కోడిరెక్క ఉమాశంకర్, గాజుల రవి కుమార్, ఆసిఫ్, బురాన్, కోటేశ్ యాదవ్,రెడ్డబోయిన వరలక్ష్మి , గ్లోరి,కమలమ్మ ధనలక్ష్మి , స్వరూప,కోసూరి వీరబాబు , పగడాల నాగరాజు, పగడాల శీను , గాలి రాము, ఇనుప శీను , లంజేపల్లి బాబు , నార్పొంగు వెంకట్ , పరికపెల్లి ఎల్లయ్య , ఎస్ కే యాకూబ్, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని రూప శ్రీ ఈ గురువుల ఆర్థిక చేయూత ఆదర్శనీయం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ: గురువు అంటే కేవలం జ్ఞానాన్ని పంచేవాడు మాత్రమే కాదు కష్టకాలంలో కంటి తుడుపుగా మారి జీవితాన్ని నిలబెట్టే దైవ స్వరూపం అని ఈ ఉపాధ్యాయులు నిరూపించారు. విద్యార్థిని అనారోగ్యాన్ని తమ ఇంటి బిడ్డ కష్టంగా భావించి ఉపాధ్యాయులంతా ఒక్కటై అందించిన ఈ ఆర్థిక సాయం కేవలం ధనం కాదు.. ఆ బాలికకు ప్రసాదించిన పునర్జన్మ తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన మొగునూరి కృష్ణ, యశోద దంపతుల కుమార్తె రూప శ్రీ బిల్లుపాడు ఎంపీపీ ఎస్ లో నాలుగో తరగతి చదువుతుంది. రూపాశ్రీ ఇటీవల ప్లేట్లెట్స్ తగ్గిపోయి తీవ్రమైన అనారోగ్యానికి గురై హైదరాబాదులో నిలోఫర్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటుందని విషయం తెలుసుకున్న మండలానికి చెందిన ఉపాధ్యాయులు పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆ విద్యార్థిని రూ.86 వేల ఆర్థిక సహాయాన్ని మండల విద్యాశాఖ అధికారి నెమ్మకంటే దామోదర ప్రసాద్ చేతుల మీదుగా రూప శ్రీ కుటుంబ సభ్యులకు అందజేశారు. తోటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందనే విషయాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించిన ఉపాధ్యాయుల ఉదారత అందరికీ ఆదర్శనీయమని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీ ఎస్ మండల అధ్యక్షులు ఉంగరాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైరా మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చావా శ్రీనివాసరావు...



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండల వనరుల కేంద్రంలో నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించి రిజిస్టర్లో తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కార్యక్రమాలను పాఠశాలలో మంచిగా అమలయ్యే విధంగా చూసి ఉపాధ్యాయులను కార్యోన్ముఖులను చేసి విద్యాభివృద్ధిలో ముందు ఉండటం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, గరికపాడు ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు పిఆర్టియు వెలిశెట్టి నరసింహారావు, వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, యుటిఎఫ్ భాస్కరరావు సుధాకర్, టిపిటిఎఫ్ విజయ్ నాగేశ్వరరావు, ఎస్ టి ఎఫ్ పెనుగొండ ఉపేందర్ రావు ఎస్టియు కరుణాకర్ రావు మరియు ఉపాధ్యాయులు, ఎంఆర్సి స్టాఫ్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి రాంబాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,ఏపూరి మహేందర్,తోటకూరి శివయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వర్గాల కతీతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ బాధ్యతను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తానని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు.

# నారాయణపురం రైతులకు అవగాహన..

- ముందస్తు పత్తి విత్తనాలు వేయొద్దని రైతులకు విజ్ఞప్తి...
- సత్తుపల్లి ఏడీఏ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,
- మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల రైతులకు విజ్ఞప్తి ముందస్తుగా పత్తి విత్తనాలు వేసుకోవద్దుసత్తుపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తల్లాడ మండలంలో నారాయణ పురం రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల ప్రకారం, స్థిరమైన వర్షపాతం నమోదై భూమిలో తగిన తేమ ఏర్పడిన తర్వాత మాత్రమే పత్తి విత్తనాలు విత్తడం శ్రేయస్కరం.పత్తి విత్తనాల మొలకకు నేలలో సరిపడ తేమ మరియు అనుకూల ఉష్ణోగ్రతలు అత్యంత అవసరం. సాధారణంగా పత్తి విత్తనాలు మంచి మొలక ఇవ్వాలంటే నేలలో కనీసం 60--70 శాతం తేమ ఉండాలి. అలాగే నేల ఉష్ణోగ్రత సుమారు 18సీసీ నుండి 30సీసీ మధ్య ఉండటం అనుకూలం. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉండటం మరియు వర్షాలు స్థిరంగా లేకపోవడం వల్ల నేలలో తేమ నిల్వ ఉండడం లేదు.స్వల్ప వర్షం పడిన వెంటనే విత్తనాలు విత్తితే మొదట మొలక వచ్చినా, తరువాత తేమ అందక మొక్కలు ఎండిపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని వ్యవసాయ శాస్త్రంలో "మాయిశ్చర్ స్ట్రెస్" అంటారు. ఈ పరిస్థితుల్లో వేర్ల పెరుగుదల దెబ్బతిని మొక్క బలహీనపడుతుంది. తిరిగి విత్తాల్సిన పరిస్థితి రావడంతో రైతులకు అదనపు ఖర్చు భారం పడుతుంది.అదేవిధంగా ముందస్తు విత్తనం వల్ల పంట ప్రారంభ దశలోనే అధిక ఉష్ణోగ్రతలు మరియు పొడి వాతావరణానికి గురవుతుంది. దీని ప్రభావంతో ఆకుల పెరుగుదల తగ్గి, మొక్కల శారీరక క్రియలు మందగిస్తాయి. ముఖ్యంగా పత్తిలో ప్రారంభ దశలో వర్షాభావం ఉంటే పూత, కాయల ఏర్పాటుపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ముందస్తు సాగు వల్ల పురుగులు మరియు తెగుళ్ల ముప్పు కూడా అధికమవుతుంది. ముఖ్యంగా జాసిడ్స్, తామర పురుగు, తెల్లదోమ వంటి పీల్చే పురుగులు పొడి వాతావరణంలో వేగంగా వ్యాపిస్తాయి. బలహీనమైన మొక్కలపై వీటి ప్రభావం ఎక్కువగా ఉండి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది.పత్తి సాగుకు అనువైన పరిస్థితులు ఏర్పడాలంటే కనీసం 75--100 మిల్లీమీటర్ల మేర సమగ్ర వర్షపాతం నమోదై, భూమిలో తగిన తేమ నిల్వ ఉండాలి. రైతులు వాతావరణ సూచనలు, వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయాల సూచనలను పాటిస్తూ సరైన సమయంలోనే విత్తనాలు విత్తాలి.అలాగే ధృవీకరించిన మరియు నాణ్యమైన విత్తనాలను మాత్రమే లైసెన్స్ కలిగిన దుకాణాల నుంచి కొనుగోలు చేయాలి. కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలి.రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సరైన సమయంలో సాగు ప్రారంభిస్తేనే అధిక దిగుబడులు మరియు మెరుగైన లాభాలు పొందగలరు.ఌ పత్తి సాగు నిషేధం..పత్తి విత్తనాలు మన దదేశంలో (+జూాజ)అనుమతి లేదు పత్తి విత్తనాలు ఉత్పత్తి ,విత్తనం,సాగు విత్తన చట్టం 1966విత్తన నియమావళి 1968విత్తన నియంత్రణ ఉత్తర్వులు 1963పర్యావరణ రక్షణ చట్టం1986పర్యావరణ రక్షణ నియమావళి 1989ప్రకారం నేరం అవసరమైతేౖాణ చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటారుఅనుమానం ఉన్న చోట వ్యవసాయ అధికారులు పత్తి విత్తనాలు ,పతి పంట ఆకుల నమూన సేకరించి ల్యాబ్ లకు పంపుతారు. ఆ నమూనాలలో ఌ జీన్స్ ఉన్నట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు ప్రభుత్వ అనుమతి లేని విత్తనాలు అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.మండలంలో ఎక్కడైనా లైసెన్స్ లేకుండా నకిలీ పత్తి విత్తనాలు.. హెచ్ టి పత్తి విత్తనాలు అమ్మినసరఫరా చేసిన సమాచారం ఉంటే..మండల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలియ చేయండి ..కావున రైతుసోదరలు ఇటువంటి విత్తనాలు సాగు చేసి మోసపోకూడదని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, ఏఈఓ కైసర్ ,రైతులు గొడుగునూరి లక్ష్మిరెడ్డి,వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ,యరమల ముత్తిరెడ్డి, ఎరమల అచ్చి రెడ్డి,తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి,వేమిరెడ్డి సీతారామిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో

# విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాం...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ల ద్వారా సర్వేయర్లకు ఆదాయం వచ్చే అవకాశాలు..
- రీ సర్వే కార్యక్రమాల్లో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తాం..
- లైసెన్స్డ్ సర్వేయర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

లైసెన్స్డ్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్డ్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లైసెన్స్డ్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిస్షిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్స్లు జారీ చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని, భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని, దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్డ్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్డ్ సర్వేయర్కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో లైసెన్స్డ్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రంను

# సందర్శించిన సిపిఎం మండల కమిటీ బృందం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 16:

అదనపు లారీలను ఐకేపి ధాన్యత్ కొనుగోలు కేంద్రాలకు పంపించాల్సిన అవసరం ఉం దని సిపిఎం మండల కమిటీ సభ్యుడు పొదల నాగరాజు అన్నారు. మండలంలోని ఆశ్వరావుపల్లి వరి ధాన్యం కొనుగోలు కేం ద్రంను సిపిఎం మండల కమిటీ బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ ఆశ్వరావుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత ఆరు రోజుల నుండి లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాలు ఎక్కడికక్కడే ఉండిపోయాయని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడ లారీలను పంపించి వరి ధాన్యం కొనుగోలు చేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మీసరగండ్ల నర్సయ్య, ప్యారాల రాజు, గద్ద స్వామి, గద్ద రాజు, రేణుక, విజయ, మమత, అనిల్, వెంకటయ్య, కమలాకర్, ఎల్లయ్య, సురేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట /మే 16 : అక్షరం న్యూస్ –: శనివారం రోజు ఆలేర్ బి.సి కాలనీ లో పంతం యాదగిరి మరణించినందున ఆలేర్ మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 12వార్డు కౌన్సిలర్ జెట్ట నీరజ సిద్ధులు వెంకట రెడ్డి, ఎర్ర శ్రీను, వస్పరి సాగర్, ఎక్కలదేవి భాస్కర్, బీమేష్, రేగోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య శని జయంతి సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



హన్మకొండ జిల్లా / భీమదేవరపల్లి / మే 16 / అక్షరం న్యూస్

కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శనివారం అమావాస్య, శని జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి పి.కిషన్‌రావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. అమావాస్యను పురస్కరించుకుని ప్రతి నెల నిర్వహించే చండీ హోమాన్ని వైదిక పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామ పెద్దలు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి

- విజయలక్ష్మి సీతారాములు ఆధ్వర్యంలో
- నూతన ఎంఈఓ కి ఘన సన్మానం..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చావా శ్రీనివాసరావు కి అభినందనలు వైరా మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి ఉ తొలి వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు తెలియజేశారు. అదేవిధంగా ఆయన కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సెంట్రింగ్ పనులు బంద్

- ఒక ఫిట్‌కు రూ.150 రేటు సాధించే వరకు ఉద్యమం ఆగదు : కంకంటి జంగయ్య కురుమ.
- పది ఏళ్లుగా ఒకే రేటు.. లేబర్ ఛార్జీలు రెట్టింపు.. కాంట్రాక్టర్లకు భారీ నష్టాలు.



రంగారెడ్డి జిల్లా :శంకర్పల్లి :మే 16: అక్షరం న్యూస్ –:

రాష్ట్ర సెంట్రింగ్ యూనియన్ పిలుపు మేరకు నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా సెంట్రింగ్ పనులు పూర్తిగా నిలిపివేస్తున్నట్లు శంకర్‌పల్లి సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడు కంకంటి జంగయ్య కురుమ తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ నాగరాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. గత పదేళ్లుగా సెంట్రింగ్ పనులకు ఒకే రేటు కొనసాగుతుండగా, కార్మికుల లేబర్ ఛార్జీలు మాత్రం రెట్టింపుగా పెరిగిపోయాయని అన్నారు. ఈ పరిస్థితుల వల్ల సెంట్రింగ్ కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.యూనియన్ ఆధ్వర్యంలో శనివారం శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాతి ప్రవీణ్ కుమార్కు, అలాగే శంకర్‌పల్లి సీఐ మీర్ ముద్దసిర్ అలీ, ఎస్ఐ సురేష్‌కు సెంట్రింగ్ పనులు నిలిపివేస్తున్నట్లు వినతిపత్రాలు అందజేశారు. సెంట్రింగ్ పనుల రేటు పెంచాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేకపోవడంతో చివరకు ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితి నెలకొనడంతో యూనియన్ పిలుపునకు సంఘీభావంగా పనులు నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా కంకంటి జంగయ్య మాట్లాడుతూ, “గత పది సంవత్సరాలుగా సెంట్రింగ్ పనులకు రేటు మారలేదు. కానీ లేబర్ రేటు మాత్రం రెండు రెట్లు పెరిగింది. మెటీరియల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పాత రేటుతో పనులు కొనసాగించడం అసాధ్యం. కాంట్రాక్టర్లకు తీవ్ర నష్టం జరుగుతోంది” అని పేర్కొన్నారు. అందుకే ఒక ఫిట్‌కు 150 రూపాయలు రేటు నిర్ణయించే వరకు ఈ ఉద్యమాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి శేఖర్ రెడ్డి, కోశాధికారి వేమారెడ్డి, సలహాదారులు మల్లేష్, బాలరాజ్, బిక్షపతి, శ్రీనివాస్, కృష్ణ, రైటర్ కృష్ణ, బి శ్రీనివాస్, కే కృష్ణ, పోచయ్య, బంధయ్య గౌడ్, ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు. సెంట్రింగ్ పనుల రేటు పెంపు డిమాండ్‌పై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు.

# నేటి నుంచి ‘చేయూత’ సర్వే




## పింఛన్లకు లైవ్ అథెంటికేషన్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే –16(అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ‘చేయూత’ పెన్షన్ల లబ్ధిదారులు మృతిచెంది తే వారి పేరును జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించిం ది. జాతీయ సామాజిక భద్రతా పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ‘చేయూత’ పథకం కింద వృద్ధాప్య, వింతంతు, దివ్యాంగ, ఒంటరి మహిళ, చేనేత, గీత కార్మిక, తదితర వర్గాలకు పెన్షన్లు అందిస్తోంది. అయితే పెన్షన్‌దారులు మృతిచెందితే వారిని లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందు కు ప్రత్యేక ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 15 నుంచి జూన్ 15వ తేదీ వరకు గ్రామ, ప్రాంతాల్లో స్థానిక గ్రామ పంచాయతీ ల వద్ద ఫేషియల్ రికగ్నిషన్ (లైవ్ అథెంటికేషన్) సాంకేతికతనుఏర్పాటు చేశారు

## అనర్హులకు లబ్ధిచేకూరకుండా..

మృతిచెందిన లబ్ధిదారుల పేరుతో ‘చేయూ త’ పెన్షన్ల సొమ్ము దుర్వినియోగం కాకుండా లబ్ధిదారుల వివరాలను ఫేస్ రికగ్నైజేషన్ యాప్‌లో నమోదు చేస్తారు. జీవించి ఉన్న లబ్ధిదారులను లైవ్‌నెస్ అథెంటికేషన్ (జీవన ధ్రువీకరణ) నమోదు చేస్తారు. దీంతో జాబితాలో ప్రస్తుతం ఉన్న చేయూత లబ్ధిదారుల్లో మరణించిన వ్యక్తులను గుర్తించి తొలగిస్తారు. ఈ తొలగింపు కంటే ముందు మరణించిన లబ్ధిదారుల జాబితాలను గ్రామ, వార్డు సభ ల్లో ప్రకటించి వాస్తవాలను నిర్ధారించుకుంటారుగ్రామ సభ ఆమోదం ప్రకారం జీవించి ఉన్న లబ్ధిదారులకు ‘చేయూత’ పెన్షన్ యథావిధిగా కొనసాగనుండగా, మరణించిన లబ్ధిదారుల పేరుతో నిధుల దుర్వినియోగానికి చెక్ పడనుందని ప్రభుత్వం భావిస్తోంది

## లైవ్‌నెస్ అథెంటికేషన్ సహాయంతో

పేద వర్గాలకు చేయూత కోసం అందిస్తున్న సామాజిక భద్రత పెన్షన్లలో అనర్హులను తొలగించేందుకు శాస్త్ర, సాంకేతికతను వినియోగించి ప్రక్షాళన చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థల గ్రామీణ, ప్రాంతాల్లో మరణించిన లబ్ధిదారులను గుర్తించి, తొలగించడమే గాక, వాస్తవ లబ్ధిదారుల వివరాలను డిజిటలైజేషన్ చేసేందుకు సాంకేతికతను వినియోగించాలని నిర్ణయించారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం, టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సంయుక్తంగా టీజీ ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి ఫేస్ రికగ్నైజేషన్ చేయనుంది. ఆధార్ అథెంటికేషన్ ద్వారా కోర్ బ్యాంకింగ్ సర్వీసట?సను ఉపయోగించి ‘చేయూత’ లబ్ధిదారుల లైవ్ అథెంటికేషన్ నమోదుచేసే బాధ్యతలను క్షేత్రస్థాయి అధికారులకు అప్పగించారు



## దుర్వినియోగం అరికట్టడానికి

ముస్తాబాద్ మండల పరిధిలో 22గ్రామాలలో లబ్ధిదారులు ఉన్నారు. అయితే వీరిలో కొంతమంది మృతిచెందినా, వారి వారసులు ఈ విషయాన్ని సంబందించిన విభాగాలకు సమాచారం అందించడం లేదు. దీంతో లబ్ధిదారుల పేరున బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ సొమ్ము జమవుతుండగా, వారి వారసులు ఏటీఎం ద్వారా నగదును ఉపసంహరించుకుంటున్నారు. ఫలితంగా ఈ పథకం దుర్వినియోగం అవుతున్నట్టు ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి రావడంలో ఆధునిక శాస్త్ర, సాంకేతికతను వినియోగించి లబ్ధిదారులు జీవించి ఉన్నట్టు లైవ్‌నెస్ అథెంటికేషన్‌ను అప్‌లోడ్ చేయనున్నారు.

# వేసవిలో రోజూ కొబ్బరి నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు.. ఒక నెల రోజుల పాటు ట్రై చేయండి

జశీఏశీఅబ్ ఔఫవతీ । కొబ్బరి నీళ్లు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సహజ పానీయంగా చాలా మంది తాగుతుంటారు. రుచితోపాటు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూడా ఇవి ప్రజాదరణ పొందాయి. అయితే రోజూ ఒక నెలపాటు కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో కొన్ని నెమ్మదిగా కనిపించే మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒక్కసారిగా కనిపించకపోయినా, క్రమంగా శరీరానికి ఉపశమనం, సమతుల్యతను అందిస్తాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సహజంగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం మరింత హైడ్రేటెడ్‌గా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## గుండె ఆరోగ్యానికి మేలు..

పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పనితీరు, నరాల సంకేతాలు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని చెబుతున్నారు. శరీరంలో పొటాషియం లోపం ఉన్నవారికి ఇది సహజమైన మద్దతు అందిస్తుందని పేర్కొంటున్నారు. కొబ్బరి నీళ్లు తేలికగా జీర్ణమవుతాయి. కొంతమంది రోజూ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా భోజనం తరువాత భారంగా అనిపించడం తగ్గినట్టు గమనించవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. చక్కెర పానీయాలతో పోలిస్తే కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తూ, ఒక్కసారిగా షుగర్ పెరగకుండా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శరీరం కొంత ఉత్సాహంగా అనిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

## చర్మ సంరక్షణకు..

తగినంత హైడ్రేషన్ వల్ల చర్మంపై కూడా ప్రభావం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడం ద్వారా చర్మం మసకబారినట్టు కనిపించడం తగ్గించి కొంత తేమగా కనిపించేందుకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

# మే 18న నిర్వహించే మాక్ ఎక్సర్సైజ్‌కు పటిష్ట ప్రణాళిక అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

- విపత్తుల నిర్వహణ పట్ల మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలి..
- ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనల మేరకు నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ పై సమీక్షించిన అదనపు కలెక్టర్





# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి







- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి..
- నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్ఓ లు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని, ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యంచేయరాదని సూచించారు. జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని, సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూలి గత వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన అన్ని సూచనలను అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.ప్రజల వద్ద నివాస ధ్రువీకరణకు సంబంధించిన ధ్రువపత్రాలు లేని సందర్భాల్లో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన, పట్టు ఉన్న సమర్థులైన బీఎల్‌వోలను నియమించాలని ఆదేశించారు.

ఏ ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని తెలిపారు. అన్ని బీఎల్‌వోలకు పూర్తిస్థాయి శిక్షణ అందించాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడే సమయంలో ఎవరూ నిర్లక్ష్యంగా లేదా అనవసర వ్యాఖ్యలు చేయరాదని స్పష్టం చేశారు.

ఏదైనా ఓటరు పేరు జాబితాలో లేకపోతే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రధాన అజెండా అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడటమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి అభ్యంతరం, క్లెయిమ్, దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి




- రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి.
- రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు ..
- అన్ని హంగులతో ఆధునికరణ ..
- ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.

రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారం

సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

## ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ వైభవం...

ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి

ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.

## మహిళా సాధికారతతో పాడి పరిశ్రమకు బలం...

గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు.

స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ...

జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం...

మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన







**•బిజెపివి అవకాశవాద రాజకీయాలు..**

**•ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి**

**•వైరా లో మహిళా సమాఖ్య జిల్లా మహాసభలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి జ్యోతి ,జిల్లా కార్యదర్శి దండి సురేష్**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 వైరా (అక్షరం న్యూస్)

మహిళా పోరాటాలతోనే హక్కులు సాధించబడ్డాయని ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెదునూరి జ్యోతి , ఖమ్మం జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య 22వ మహాసభలు శనివారం వైరాలోని తుల్లూరు తులశమ్మ నగర్ (కమ్మ వారి కళ్యాణ మండపం) లో జరిగాయి. పోటు కళావతి, దండి శ్రీజ, సిహెచ్ సీతామహాలక్ష్మి, బేబీ రాణి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మహిళల జీవితాల్లో మార్పులు వస్తున్నాయని ప్రగతిశీల మార్పుల దిశగా మహిళా సమాఖ్య పని చేస్తుందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్ట సభల్లో కల్పించేందుకు బిల్లు ప్రవేశ పెట్టడం వెనక బిజెపి అవకాశవాద రాజకీయం దాగి ఉందన్నారు. ప్రస్తుత పార్లమెంటు సభ్యులకు అనుగుణంగానే బిల్లును ప్రవేశపెట్టవచ్చు కానీ బిజెపి ఆ దిశగా ఆలోచించకుండా డిలిమిటేషన్తో ముడిపెట్టిందని ఆమె తెలిపారు. కేవలం విపక్షాలను విమర్శించడం కోసం మాత్రమే బిల్లును ప్రవేశ పెట్టారు తప్ప బిల్లుపై బిజెపికి చిత్తశుద్ధి లేదన్నారు. దేశంలో మహిళలపై బిజెపి పాలనలో దాడులు పెరుగుతున్నాయని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కనీస న్యాయం గురించి ప్రశ్నించడం నేరంగా పరిగణిస్తున్నారని ఆమె తెలిపారు. మనుధర్మ శాస్త్రాన్ని ప్రబోధించడం ద్వారా బిజెపి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఆమె తెలిపారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు శ్రామిక మహిళలకు శాపంగా మారాయని పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ప్రజలు బతకలేని స్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుని పట్ల పోలీసులు, ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయమని సత్వరం బండి భగీరథను అరెస్టు చేసి తగు రీతిలో శిక్షించాలని జ్యోతి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తులం బంగారం, నెలకు రూ.2,500 ఖాతాల్లో జమ, విద్యార్థులకు స్కూటీలు సహా అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. సమాన పనికి సమాన వేతనం లభించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ మహిళా చైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందని మహిళల స్థితిగతులను బట్టి సమాజాభివృద్ధిపై అంచనా వేస్తారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో అట్టడుగు వర్గాలకు చేరడం లేదని అవి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు మహిళా సమాఖ్య పోరాటాలు దోహదపడాలని ఆమె కోరారు. నాయకత్వ లేమి కూడా మహిళలకు శాపంగా మారుతుందని అత్యుత్తమ నాయకత్వం తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల్లో ఆరోగ్యం పట్ల కూడా చైతన్యం అవసరమని జబ్బులకు భయపడితే ప్రాణాలకే ప్రమాదమని మారిన ఆధునీక యుగంలో ప్రతి వ్యాధికి చికిత్స ఉందని దానిని త్వరితగతిన పొందడం ద్వారా ఆరోగ్యవంతులుగాజీవించవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బుగ్గవీటి సరళ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా సమాఖ్య నిర్మాణ బాధ్యులు దొండపాటి రమేష్, మహిళా సమాఖ్య నాయకురాలు ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, బత్తినేని నీరజ, నల్లమోతు శైలజ, మందడపు రాణి, కర్నాటి నళిని, ఏపూరి పద్మ, కారం కోటమ్మ, మేళ్లచెరువు లలిత, జమ్ముల లక్ష్మి, రంజాన్బీ తదితరులు పాల్గొన్నారు. తొలుత మహాసభ ప్రారంభసూచికంగా మహిళా సమాఖ్య పతాకాన్ని బత్తినేని నీరజ ఆవిష్కరించారు. మహిళా సమాఖ్య నాయకురాలు తాటి నిర్మల సంతాప సందేశాన్ని ప్రవేశపెట్టగా కార్యదర్శి నివేదికను ఏపూరి లతాదేవి ప్రవేశపెట్టారు. ఆహ్వాన సంఘ అధ్యక్షురాలు నల్లమోతు శైలజ అధ్యక్ష ఉపన్యాసం చేశారు.

# ఇందిరా మహిళా డెయిరీ అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి





**•జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**•నిధులు వృథా కాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి..**

**•గ్రామ, మండల స్థాయిలో మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టాలి..**

**•ఉపాధి హామీ ద్వారా మౌళిక సదుపాయాల పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు పొందాలి..**

**•ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 16 (అక్షరం న్యూస్)

ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి శాఖకు కేటాయించిన లబ్ధిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి అవసరమైన గ్రామ స్థాయి, మండల స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమాంతరంగా చేపట్టాలని, దీనిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు వెంటనే పొందాలని సూచించారు. కొంతమంది లబ్ధిదారులకు అవసరమైన పశువుల షెడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ క్రింద పరిగణనలోకి తీసుకుని, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రారంభంగా వినియోగిస్తున్న డీఎంఎఫ్టీఈ నిధులను, ఉపాధి హామీ నిధులు మంజూరైన తర్వాత తిరిగి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో సభ్యులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలకు సంబంధించి, ఆసక్తి చూపిస్తూ ముందుండి పనులు చేపట్టే లబ్ధిదారులను ఎంపీడీవోలు గుర్తించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఇప్పటికే పనులు ప్రారంభమైన లబ్ధిదారుల కోసం అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రగతిశీల లబ్ధిదారులకు పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్ మొత్తాన్ని అందించి, అనంతరం ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి జమ చేసే విధానాన్ని పారదర్శకంగా, ఖచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు.

పశువుల షెడ్ల నిర్మాణం పటిష్టంగా, నాణ్యతతో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు సోలార్ వ్యవస్థ ఏర్పాటును కూడా చేపట్టాలని ఆదేశించారు. రెడ్కో అధికారులతో సమన్వయం చేసుకుని అర్హతలను పరిశీలించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సాధ్యమైన ప్రాంతాలను సాంకేతికంగా పరిశీలించి, అనుకూల ప్రాంతాల్లోనే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తిస్థాయి స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రతి బీఎంసీ వద్ద బ్రేక్ ఈవెన్ సాధించేందుకు రోజుకు ఎంత లీటర్ల పాలు సేకరించాల్సి ఉంటుందో అంచనా వేసి, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. డెయిరీ స్థిరత్వం కోసం ఎంత మేర పాలు సేకరించాలి, సేకరించిన పాలను ఎక్కడ విక్రయించాలి అనే అంశాలపై పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను వచ్చే మంగళవారం లోగా సమర్పించాలని ఆదేశించారు.గరిష్టంగా 10 రోజుల ఆపరేషనల్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి 10 రోజులకు వ్యాపారం ద్వారా నిధులు అందే విధంగా ఫైనాన్షియల్ మేనేజ్మెంట్పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణలో ఆదాయం, వ్యయం, పాల సేకరణ, మార్కెటింగ్, తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణను పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అధికారులు చొరవతో పనిచేసి కేటాయించిన బడ్జెట్ సమయానికి విడుదలై, సక్రమంగా వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఇంచార్జీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్, పంచాయతీ రాజ్ ఈఈ మహేష్, విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఓ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !



న్యూఢిల్లీ,మే16 నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్దం ఇప్పట్లో ముగస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచిపోయింది. హోర్మూజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యవాసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతునున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దిగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అనినింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణ మవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబించాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

# భోజ్‌శాల వద్ద భద్రత కట్టుదిట్టం

### హైకోర్టు తీర్పుతో జిల్లా యంత్రాంగం చర్యలు



భోపాల్,మే16 భోజరాజు కాలంలో ఏర్పాటు చేసిన భోజశాల కాలక్రమంలో ఇస్లాం దాడుల్లో కనుమరుగయ్యింది. దానిని ముస్లింలు స్వాధానం చేసుకున్నారు. ఆనాటి నుంచి ఆ వివాదం కొనసాగుతూనే ఉంది. ఇది సరస్వతీమాత ఆలయంగా హిందువుల విశ్వాసం. తాజాగా మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల కాంప్లెక్స్ హిందూ ఆలయానికి చెందుతుందని ఆ రాష్ట్ర హైకోర్టు శుక్రవారం నాడు సంచలన తీర్పు వెలువరించింది. మసీదు నిర్మాణం కోసం ముస్లింలు ప్రత్యామ్నాయ స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు జస్టిస్ విజయ్ కుమార్ శుక్లా, జస్టిస్ అలోక్ అవస్థితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. అక్కడ సరస్వతిదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆలయాన్ని సందర్శించే ప్రజలకు తగిన వసతులు కల్పించాలని సూచించింది. భోజ్‌శాల కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలని కేంద్ర పురావస్తు శాఖను ధర్మాసనం ఆదేశించింది. ఈ చారిత్రక కట్టడం పరిరక్షణ, భద్రత, మతపరమైన ఆచారాల నియంత్రణకు సంబంధించి పురావస్తు శాఖకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. 1958 నాటి ఎఎస్‌ఐ చట్టం ప్రకారం, ఈ ఆస్తుల బాధ్యతలను ఎఎస్‌ఐ నిర్వర్తిస్తుందని ధర్మాసనం తెలిపింది. భోజ్‌శాల ఆలయ వ్యవహారాలు, పరిపాలనపై కేంద్ర ప్రభుత్వం, పురావస్తు శాఖ సంయుక్తంగా తుది నిర్ణయం తీసుకుంటాయని తెలిపింది. భవిష్యత్తులో ఈ కట్టడం చారిత్రక నేపథ్యం దెబ్బతినకుండా ఎఎస్‌ఐ పర్యవేక్షణలో నిర్వహణ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. పురావస్తు శాఖ ఇటీవల సమర్పించిన రెండు వేల పేజీల సర్వే నివేదికను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. మసీదు నిర్మాణం కంటే ముందే అక్కడ పర్మార్ రాజుల కాలం నాటి ఆలయం ఉండేదని, పాత ఆలయ భాగాలతోనే మసీదు నిర్మించారని పురావస్తు శాఖ నివేదికలో పేర్కొంది. ఈ ఆధారాలనే ధర్మాసనం ప్రామాణికంగా తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సవాలు చేస్తామని ముస్లిం గ్రూపు ప్రకటించింది. మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేస్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఎఐఎఐఎం నేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ధార్ జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేసింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ధార్‌లోని భోజ్‌శాల ఆలయం- కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ పరిసరాల్లో దాదాపు 1,200 మంది పోలీసులను మోహరించారు. వివాదాస్పద ప్రదేశాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధార్ కలెక్టర్ రాజీవ్ రంజన్ మీనా హెచ్చరించారు.

# ఐసిసి టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

### నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా

### మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదిని అంతమొందించినట్లు ట్రపం ప్రకటన

వాషింగ్టన్,మే16 ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు.

ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్‘ అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

# నీట్ పేపర్ లీకుకు మరొకరు బలి

### • ఆందోళన కలిగిస్తున్న విద్యార్థుల ఆత్మహత్యలు

జయపుర,మే16 నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ లీక్‌వల్ల పరీక్ష రద్దవడంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా రాజస్థాన్‌లోనూ ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఈ పరీక్షలో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పాడంటూ అతడి తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఝున్‌ఝున్ జిల్లాకు చెందిన ప్రదీప్ మహిచ్.. తన ఇద్దరు సోదరులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. అక్కడే నీట్ పరీక్ష కోసం ఒక ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నాడు. మే 3న జరిగిన నీట్- యూజీ పరీక్ష రాశాడు. అయితే, శుక్రవారం మధ్యాహ్నం అతడు తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన అతడి సోదరి వెంటనే స్థానికుల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నీట్ పరీక్షను బాగా రాసినట్లు తన కుమారుడు చెప్పాడని, 650 మార్కులు వస్తాయన్నాడని ప్రదీప్ తండ్రి పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వ సీటు ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నాడంటూ ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పరీక్ష రద్దవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ ఘటనపై రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. నీట్ పరీక్ష రద్దు నేపథ్యంలో దిల్లీ, యూపీల్లోనూ విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.

# విదేశీ పర్యటనలపై పన్ను అంటూ కథనాలు


### ఓ టీవీ ఛానల్ కథనంపై మోడీ స్పందన

### అలాంటిదేమీ లేదంటూ ఎక్స్‌లో పోస్ట్

న్యూఢిల్లీ,మే16 విదేశీ పర్యటనలపై కూడా కేంద్ర ప్రభుత్వం పన్ను లేదా సర్‌చార్జ్ విధించేందుకు యోచిస్తోందంటూ వచ్చిన వార్తలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ కథనంలో నిజమనేదే లేదని తేల్చి చెప్పారు. పశ్చిమాసియా ఘర్షణలతో ముడిచమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ అంతకంతకూ పతనం అవుతున్న నేపథ్యంలో ఆర్థిక రంగంపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం విదేశీ పర్యటనలపై తాత్కాలికంగా పన్ను విధించేందుకు యోచిస్తోందని సీఎన్‌బీసీఒక కథనాన్ని ప్రసారం చేసింది. ఈ కథనంపై ప్రధాని ఘాటుగా స్పందించారు. 'ఇది పూర్తిగా అసత్యం. ఈ కథనంలో వాస్తవమనేదే లేదు. విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించే ప్రశ్నే లేదు. వ్యాపార నిర్వహణ, ప్రజల జీవనాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు మేము కట్టుబడి ఉన్నాము' అని ప్రధాని ఎక్స్ వేదికగా స్పష్టతనిచ్చారు. ప్రధాని పోస్టు తరువాత ఆ వార్తా ఛానల్ కూడా తన కథనాన్ని ఉపసంహరించుకుంది. తమ కథనంలో కచ్చితత్వం లోపించిందని అంగీకరించింది. ఈ తప్పిదానికి విచారం వ్యక్తం చేస్తున్నామంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. దేశంలో ఇంధన రంగంలో గడ్డు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని శుక్రవారం యూఏఈలో పర్యటించారు. భారత్‌లో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలకు సంబంధించి యూఏఈతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. దేశీయ ఇంధన రంగ భద్రత, ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ దిశగా ఈ ఒప్పందం కుదిరింది.

# తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

### చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు



వాషింగ్టన్,మే16 : తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

# బంగారం ధరల్లో పతనం

పదిగ్రాములపై రూ.980ల మేర తగ్గిన ధర

రూపాయి మారకం కనిష్టానికి చేరిక

న్యూఢిల్లీ,మే16 భారత్‌లో శనివారం కూడా బంగారం, వెండి ధరల్లో పతనం కనిపించింది. అంతర్జాతీయ అనిశ్చితులకు తోడు యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, డాలర్ బలపడుతున్న నేపథ్యంలో దేశంలో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, శనివారం ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980ల మేర తగ్గి రూ.1,56,930కు పడిపోయింది. 22 క్యారెట్ల ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.900ల మేర తగ్గి రూ.1,43,850కు చేరుకుంది. నగరంలో కిలో వెండి ధర రూ.15 వేల మేర తగ్గి రూ.2.9 లక్షలకు దిగింది. దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున రూ.950 మేర తగ్గింది. వెండి ధరలో రూ.10 వేల మేర కోత పడింది. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,60,910కు చేరుకుంది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,47,500 వద్ద ట్రేడవుతోంది. న్యూఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,57,080గా, 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,44,000గా ఉంది. ముంబైలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,930కు చేరుకోగా 22 క్యారెట్ల వెండి ధర 1,43,850కు చేరింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధర రూ.3 లక్షల మార్కు దిగువకు చేరుకుంది. చెన్నైలో గరిష్ఠంగా కిలో వెండి రూ.2.9 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇదిలావుంటే భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ శుక్రవారం ఒక దశలో 50 పైసలు క్షీణించి రూ.96.14కు చేరుకుంది. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు రూ.96 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి.

# టీమిండియాలో భారీ మార్పులు..




2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఘన విజయం తర్వాత భారత వన్డే జట్టు ప్రదర్శన గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో పరాజయం, ఆ తర్వాత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాభవం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ భారత్‌కు అత్యంత కీలకంగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, సెలెక్టర్లు ఇప్పటి నుంచే జట్టును పునర్నిర్మించే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన యువ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో పెద్దపీట వేయబోతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్ గత కొంతకాలంగా సెలెక్టర్ల తలుపు తడుతూనే ఉన్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో అతడు సృష్టించిన పరుగుల సునామీ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోనే 90కి పైగా సగటుతో 725 పరుగులు సాధించి, టోర్నీలోనే రెండో అత్యధిక రన్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో నాలుగు భారీ సెంచరీలు ఉండటం విశేషం. ప్రస్తుతం టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పూర్తిగా ఫిట్‌గా లేకపోవడంతో, అఫ్గాన్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి పడిక్కల్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత జట్టులోకి మరో వికెట్ కీపర్ బ్యాటర్‌ను తీసుకోవాలని యాజమాన్యం గట్టిగా భావిస్తోంది. ఈ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు ఇషాన్ కిషన్. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వేట సాగించిన కిషన్, 2026 టీ20 ప్రపంచకప్ విజయంలోనూ కీలక పాత్ర పోషించాడు. మధ్య ఓవర్లలో స్పిన్నర్లపై విరుచుకుపడుతూ వేగంగా పరుగులు రాబట్టడంలో కిషన్ దిట్ట. కేఎల్ రాహుల్ మొదటి ఛాయిస్ కీపర్‌గా ఉన్నప్పటికీ, కిషన్ రూపంలో ఒక ఎడమచేతి వాటం దూకుడున్న బ్యాటర్ జట్టుకు అదనపు బలాన్ని ఇస్తాడనడంలో సందేహం లేదు. వన్డేల్లో 27 మ్యాచ్‌లాడి 42 సగటుతో ఒక డబుల్ సెంచరీతో సహా 933 పరుగులు చేసిన ఘనమైన రికార్డు ఇషాన్ సొంతం. ఐపీఎల్ 2026 కనుగొన్న అద్భుత వజ్రం ప్రిన్స్ యాదవ్. తన బుల్లెట్ లాంటి వేగంతో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించడం ఇతడి శైలి. ఈ సీజన్‌లో విరాట్ కోహ్లిని అవుట్ చేసిన తీరే ఇతడి నైపుణ్యానికి నిదర్శనం. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా విజయ్ హజారే ట్రోఫీలోనూ ప్రిన్స్ సత్తా చాటాడు. టోర్నీలో 18 వికెట్లతో టాప్-5 బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ దక్షిణాఫ్రికాలోని బౌన్సీ పిచ్‌లపై జరగనుంది. అలాంటి పిచ్‌లపై ప్రత్యర్థులను భయపెట్టే ఎక్స్‌ప్రెస్ పేసర్ భారత్‌కు ఎంతో అవసరం. ఆ లోటును భర్తీ చేయగల సత్తా ప్రిన్స్ యాదవ్‌కు ఉంది. అందుకే అతడిని వన్డే జట్టులోకి తీసుకురావాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. అఫ్గానిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్ టీమిండియా భవిష్యత్తుకు దిక్సూచి లాంటిది. పాత తప్పులను సరిదిద్దుకుంటూ, యువ రక్తాన్ని జట్టులోకి ఆహ్వానించి కొత్త శకానికి నాంది పలకడానికి ఇది సరైన సమయం. దేవదత్ పడిక్కల్ క్లాస్ బ్యాటింగ్, ఇషాన్ కిషన్ మాస్ పవర్, ప్రిన్స్ యాదవ్ బుల్లెట్ వేగం తోడైతే భారత జట్టు వన్డేల్లో మళ్లీ నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. సెలెక్టర్ల సాహసోపేత నిర్ణయాలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో చూడాలి.



# అలెన్, రఘువంశీ విధ్వంసం..

### గుజరాత్‌పై విజయంతో ప్లే ఆఫ్స్ రేసులో కోల్‌కతా..!





పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=) నిలిచింది. గెలిచి తీరాల్సిన మ్యాచ్‌లో టేబుల్ టాపర్ గుజరాత్ టైటాన్స్(+బయిఖీఫ్ ఎఖఅం)కు షాకిస్తూ కీలకమైన రెండు పాయింట్లు సాధించింది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో ఫిన్ అలెన్(93), రఘువంశీ(82 నాటౌట్)లు తుఫాన్ ఇన్నింగ్స్‌తో 247 రన్స్ కొట్టిన కోల్‌కతా.. ఆపై ప్రత్యర్థిని కట్టడి చేసింది. శుభ్‌మన్ గిల్(85), బట్లర్() అర్ధశతకాలతో పోరాడినా సరిపోలేదు. ఈ విజయంతో రహానే బృందం ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకుంది.

ఐపీఎల్ 19లో ప్లే ఆఫ్స్ రేసు రోజురోజుకు ఆసక్తికరంగా సాగుతోంది. ఇక కష్టమే అనుకున్న జట్లు సంచలన విజయాలతో ముందున్న జట్లకు షాకిస్తున్నాయి. మొన్న ముంబై ఇండియన్స్, నిన్న లక్నో సూపర్ జెయింట్స్ .. ఈరోజు కోల్‌కతా నైట్ రైడర్స్ సూపర్ విక్టరీతో నాకౌట్ పోరును ఉత్కంఠగా మార్చేశాయి. తొలుత గుజరాత్ బౌలర్ల భరతం పడుతూ ఓపెనర్ ఫిన్ అలెన్(93), రఘువంశీ(82 నాటౌట్)లు భారీ స్కోరందించగా.. అనంతరం బౌలర్లు గొప్పగా కట్టడి చేశారు. భారీ ఛేదనలో గుజరాత్ టైటాన్స్ ఓపెనర్లు సాయి సుదర్శన్(23) శుభ్‌మన్ గిల్(85) దూకుడుగా ఆడారు. కానీ, బంతి చేతికి తగిలి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. నిశాంత్ సింధు(1)ను నరైన్ ఔట్ చేశాడు. జోస్ బట్లర్(57) గిల్ గెలుపు బాధ్యత తీసుకున్నారు. బౌండరీలతో చెలరేగిన కెప్టెన్ 33 బంతుల్లో అర్ధ శతకం అందుకోగా.. బట్లర్ సైతం బాదేశాడు. శతక భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయాన్ని నరైన్ విడదీశాడు. అప్పటికీ గుజరాత్ విజయానికి 22 బంతుల్లో 71 పరుగులు కావాలి. తిరిగి బ్యాటింగ్‌కు వచ్చిన సుదర్శన్, బట్లర్‌తో కలిసి ప్రయత్నించినా గుజరాత్‌ను గెలిపించలేకపోయాడు. చివరి ఓవర్లో 40 రన్స్ అవసరమవ్వగా.. గుజరాత్ 218కే పరిమితమైంది.

### అలెన్, రఘువంశీ వీరబాదుడు

కోల్‌కతాను ఆదిలోనే దెబ్బకొట్టాడు సిరాజ్. ఓపెనర్ రహానే(14)ను బౌల్డ్ చేసి గుజరాత్‌కు బ్రేకిచ్చాడు. ఆ తర్వాత ఫిన్ అలెన్(93) రెచ్చిపోయాడు. రషీద్ ఖాన్ ఓవర్లో తొలి మూడు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపాడు. 14, 33 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద లైఫ్ లభించడంతో అర్ధ శతకం బాదేసి రఘువంశీ(82 నాటౌట్)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. హోల్డర్‌ను రెండు సిక్సర్లతో అరుసుకోగా 9 ఓవర్లకు స్కోర్ వంద అయింది. తుఫాన్ ఇన్నింగ్స్ ఆడిన అలెన్ 12వ ఓవర్లో సిక్సర్ కొట్టబోయి బౌండరీ వద్ద రషీద్ క్యాచ్ పట్టగా ఔటయ్యాడు. అలెన్ ఔటైనా రఘువంశీ జతగా గ్రీన్ (52 నాటౌట్) దంచాడు. డెత్ ఓవరల్లో వీరిద్దరి విధ్వంసంతో కోల్‌కతా నిర్ణీత ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 247 పరుగులు కొట్టింది.

# టైటిల్ గెలవాలంటే ఆటగాళ్ళు రాణించాలి

### గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్



బ్యాటర్లతో మ్యాచ్‌లు గెలవచ్చని, టైటిల్ గెలవాలంటే మాత్రం బౌలర్లు రాణించాలని గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. అదృష్టవశాత్తు ఈ సీజన్‌లో తమ బౌలర్లు అదరగొడుతున్నాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో గుజరాత్ టైటన్స్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. ఈ సందర్భంగా మాట్లాడిన శుభ్‌మన్ గిల్ పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. పిచ్‌పై తేమ ఉన్నట్లు కనిపిస్తుంది. నిన్న వర్షం పడటంతో పిచ్ కొంచెం జిగటగా ఉంది. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారవచ్చు. మా బౌలర్ల అసాధారణ ప్రదర్శనతో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచాం. మా బౌలర్లను మేం నమ్ముతున్నాం. బ్యాటర్లు మ్యాచ్‌లు గెలిపించవచ్చు. కానీ టైటిల్ గెలవాలంటే బౌలింగ్ విభాగం ఫామ్‌లో ఉండాలి. అదృష్టవశాత్తూ మా బౌలర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఈ సీజన్‌లో మా బౌలింగ్ విభాగం అత్యుత్తమంగా ఉంది. మాకు మంచి మూమెంటమ్ లభించింది. మా నిలకడైన ప్రదర్శనను కొనసాగించాలి. ప్రస్తుతం ఏ జట్టును తక్కువ అంచనా వేసే దశ కాదు. మేం తదుపరి రెండు మ్యాచ్‌లు గెలిచి టాప్-2లో నిలవాలనుకుంటున్నాం. టాప్-2లో నిలిస్తే అదనపు ప్రయోజనం చేకూరుతోంది. మరో మ్యాచ్ ఆడే అవకాశం దక్కుతుంది. ఆ మ్యాచ్ ఆడే పరిస్థితి రాకూడదని మేం కోరుకుంటున్నాం. కానీ ఆ ఆప్షన్ ఉండటం వల్ల సహజంగా ఆడే అవకాశం లభిస్తుంది. ఈ మ్యాచ్‌లో మేం మా విన్నింగ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే అన్నాడు.

## కోహ్లి, ధోనీ సరసన సునీల్ నరైన్..



ధనాధన్ లీగ్‌లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ నరైన్ కెరీర్‌లో ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుంది. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున అతడికి ఇది 200వ ఐపీఎల్ మ్యాచ్. లీగ్ చరిత్రలో ఒకే జట్టు తరపున ఈ మైలురాయిని అందుకున్న నలుగురు అగ్రశ్రేణి ఆటగాళ్ల జాబితాలోకి నరైన్ చేరిపోయాడు. నిలకడకు, జట్టుపై ఉన్న విధేయతకు ప్రతీకగా నిలిచిన ఆటగాళ్లు మాత్రమే ఈ ఘనత సాధించారు. 2008 తొలి సీజన్ నుంచి బెంగళూరు జట్టుతోనే ఉన్న విరాట్ కోహ్లి ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఆ తర్వాత ధోనీ, రోహిత్ శర్మ వంటి భారతీయ క్రికెట్ దిగ్గజాలు ఉన్నారు. ఇప్పుడు వీరి సరసన ఓ విదేశీ ఆటగాడిగా నరైన్ నిలవడం అతడి అంకితభావానికి నిదర్శనం. సునీల్ నరైన్ కేవలం మ్యాచ్‌లు ఆడటమే కాదు, కోల్‌కతా జట్టుకు ఎన్నో అద్భుత విజయాలను అందించాడు. ఐపీఎల్ కెరీర్ మొత్తంలో అతడు ఇప్పటివరకు 203 వికెట్లు పడగొట్టాడు. ఇందులో కేవలం 19 పరుగులిచ్చి 5 వికెట్లు తీయడం అతడి అత్యుత్తమ ప్రదర్శన. బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తూ కేవలం 6.78 ఎకానమీతో బౌలింగ్ చేయడం నరైన్‌కే చెల్లింది. లోయర్ ఆర్డర్‌లో వచ్చి మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడే పించ్ హిట్టర్‌గానూ జట్టుకు ఎన్నో సేవలు అందించాడు. ప్రస్తుత సీజన్‌లోనూ నరైన్ తనదైన శైలిలో రాణిస్తున్నాడు. ఆడిన పది మ్యాచ్‌ల్లో 11 వికెట్లు తీసినప్పటికీ, అతడి ఎకానమీ రేటు 6.64గా ఉండటం గమనార్హం. పరుగులు వరదలా పారుతున్న ఈ లీగ్‌లో ఇంత తక్కువ ఎకానమీతో బౌలింగ్ చేయడం విశేషం. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌లలో రెండేసి వికెట్లు తీసి ప్రత్యర్థి బ్యాటర్ల జోరుకు అడ్డుకట్ట వేశాడు. వ్యక్తిగతంగా సునీల్ నరైన్ అద్భుత మైలురాయిని అందుకున్నప్పటికీ, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పరిస్థితి మాత్రం ప్రస్తుతం అంత ఆశాజనకంగా లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఆ జట్టు ఉనికి ఇప్పుడు చెదిరిపోయే స్థితికి చేరింది. బెంగళూరుతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోవడంతో కేకేఆర్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. సమీకరణాల ప్రకారం కోల్‌కతా జట్టు టోర్నీలో నిలవాలంటే ఇకపై ఆడబోయే మిగిలిన మూడు మ్యాచ్‌ల్లోనూ భారీ తేడాతో విజయం సాధించాలి. అంతటితో ఆగకుండా, మిగిలిన జట్ల గెలుపోటములు, నెట్ రన్ రేట్ వంటి ఎన్నో లెక్కలు కోల్‌కతాకు అనుకూలంగా రావాల్సి ఉంటుంది. మిగతా జట్లు మెరుగైన ఫామ్, రన్ రేట్‌తో దూసుకుపోతుండటంతో, ఈ సీజన్‌లో కోల్‌కతా ప్లేఆఫ్స్‌కు చేరడం దాదాపు అసాధ్యమనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. సమిష్టి ప్రదర్శన లేక జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నప్పటికీ, సునీల్ నరైన్ సాధించిన ఈ మైలురాయి మాత్రం కేకేఆర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. ఒకే జట్టును నమ్ముకుని, సుదీర్ఘ కాలం పాటు ఆ ఫ్రాంచైజీకి వెన్నుముకగా నిలవడం సామాన్యమైన విషయం కాదు. కోల్‌కతా అభిమానుల గుండెల్లో నరైన్ ఎప్పటికీ ఒక అజేయమైన 'మిస్టరీ కింగ్'గానే నిలిచిపోతాడు.

## ఐపీఎల్ ఫైనల్‌కు పీసీబీ చీఫ్ నఖ్వీ..?






ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2026) ముగింపు దశకు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచంలో ఒక ఊహించని పరిణామం చోటుచేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా మే 30, 31 తేదీల్లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక బోర్డు సమావేశాలు జరగనున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా తొలుత దోహాలో జరగాల్సిన ఈ సమావేశాలను ఐసీసీ అహ్మదాబాద్‌కు మార్చింది. ఐసీసీ నిబంధనల ప్రకారం సభ్య దేశాల ప్రతినిధులందరికీ ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో భాగంగానే పీసీబీ ఛైర్మన్, ప్రస్తుత పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీకి కూడా భారత్ రావాల్సిందిగా పిలుపు అందింది. ఐసీసీ సమావేశాలతో పాటు నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఐపీఎల్ 2026 మేగా ఫైనల్‌ను వీక్షించేందుకు కూడా నఖ్వీకి ఆహ్వానం అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఇది బీసీసీఐ వ్యక్తిగతంగా పంపిన ఆహ్వానం కాకపోయినప్పటికీ, భారత్-పాక్ మధ్య ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాక పెద్ద చర్చనీయాంశంగా మారింది. అయితే, ఆయన భారత్ పర్యటనకు వస్తారా లేదా అనేది పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉందని అక్కడి మీడియా సంస్థలు పేర్కొంటున్నాయి. మొహ్సిన్ నఖ్వీ భారత్ రాకపై వార్తలు రాగానే, గతేడాది జరిగిన ఆసియా కప్ వివాదాన్ని అభిమానులు మళ్లీ తెరపైకి తెచ్చారు. ఆసియా కప్ 2025 టోర్నీ సమయంలో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి కారణంగా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించారు. ఆ తర్వాత ఫైనల్ గెలిచిన భారత్ ప్రెజెంటేషన్ వేడుకల్లో పీసీబీ ఛైర్మన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి ఇష్టపడలేదని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆ సమయంలో తీవ్ర అసంతృప్తికి లోనైన నఖ్వీ, ట్రోఫీని, మెడల్స్‌ను తీసుకుని మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆ ప్రతిష్టాత్మక ఆసియా కప్ ట్రోఫీ పీసీబీ ఆదేశాల మేరకు దుబాయ్‌లోని ఒక లాకర్‌లో బంధించి ఉంచినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై బీసీసీఐ ఐసీసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ నేపథ్యంలో నఖ్వీ భారత్ పర్యటన వార్తలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో గట్టిగా స్పందిస్తున్నారు. "నఖ్వీ గారూ.. భారత్‌కు వస్తే కరచాలనాలు వద్దు కానీ, మా ఆసియా కప్ ట్రోఫీని మాత్రం మాతో పాటే తీసుకురండి" అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. "భారత్ రావాలనుకుంటే ఒట్టి చేతులతో కాదు, ఆసియా కప్‌తో పాటు ఆటగాళ్లకు ఇవ్వాల్సిన మెడల్స్ కూడా వెంట పెట్టుకుని రావాలి" అని మరికొందరు హెచ్చరిస్తున్నారు.

# పెద్ది షూటింగ్‌లో ఉండలేకపోయిన చిరంజీవి

**ఆసక్తికర విషయాలు పంచుకున్న బుచ్చిబాబు సానా**

'పెద్ది' సినిమా కోసం రామ్‌చరణ్ ఎంతో కష్టపడ్డారని దర్శకుడు బుచ్చిబాబు చెప్పారు. ఆయన దర్శకత్వంలో చరణ్ హీరోగా తెరకెక్కిన సినిమా 'పెద్ది'. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు కొన్ని ఆసక్తికర విషయాలు






పంచుకున్నారు. రామ్ చరణ్‌కు కథ చెప్పగానే ఓకే అన్నారు. ఆ తర్వాత ఒకసారి ఇంటికి వెళ్లినప్పుడు చిరంజీవి తనకు కూడా కథ చెప్పమని అడిగారు. ఆయనకు కథ చెప్పడం గొప్ప అనుభవం. చాలా ఆసక్తిగా వింటారు. పాత్రల్లో లీనమైపోతారు. 'పెద్ది' సెట్స్‌కు కూడా వచ్చారు. చరణ్ పడుతున్న కష్టాన్ని చూసి గంటన్నర కంటే ఎక్కువసేపు ఉండలేకపోయారు. ఆయన వచ్చినప్పుడు కుస్తీ పోటీ సీన్ షూటింగ్ జరుగుతోంది. ఎండలో అలా రామ్‌చరణ్ కష్టపడడం చూడలేక అక్కడినుంచి వెళ్లిపోయారు. 'తండ్రి ఎంత కష్టమైనా పడతాడు కానీ, కొడుకు కష్టాన్ని మాత్రం చూడలేడు కదా..' అనిపించింది. మనం ఎంత కష్టపడితే దానికి తగిన ఫలితం వస్తుంది అని చిరంజీవి చెప్పారు. మీ శ్రమకు తగిన ఫలితాన్ని ఆడియన్స్ ఇస్తారని ప్రోత్సహించారు' అని తెలిపారు. పెద్ది'లో పాటలు కూడా హైలైట్‌గా నిలుస్తాయి. ఏఆర్ రెహమాన్‌తో వర్క్ చేయడం గొప్ప అనుభూతి. ఆయన ఎవరికీ తన నంబర్ ఇవ్వరట. నేను కలిసి కథ చెప్పిన మొదటిసారే నంబర్ ఇచ్చారు. అప్పటి నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులోనే ఉన్నారు. ఇందులో స్పెషల్ సాంగ్ అదిరిపోతుంది. ఆ ఆడియో బ్లాస్ట్ అయిపోతుంది. గొప్ప వ్యక్తి. 1000 సార్లు ఆయన ట్యూన్స్‌ను రిజెక్ట్ చేసినా మరొకటి చేద్దాం అనే మనస్తత్వం. చికిరి పాటకు నన్ను పక్కన కూర్చోబెట్టి ట్యూన్ అందించారు. పాజిటివ్‌గా ఉంటారు అని బుచ్చిబాబు చెప్పారు. జాన్వీకపూర్ కూడా చాలా నిబద్ధతతో వర్క్ చేశారని ఒక్క రోజు కూడా ఇబ్బంది పెట్టలేదని తెలిపారు.


## పెద్ది ట్రైలర్..జస్ట్ వావ్ అంటూ చిరు లీక్స్

**ముందే ట్రైలర్ చూసి ..బృందాన్ని ప్రశంసించిన చిరంజీవి**




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది'పై అభిమానుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. 'చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి' అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. 'మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు? నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. 'సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది' అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

## అనుపమ మరీచిక ట్రైలర్ విడుదల




టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక'. సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రొడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

## అగ్రతారల మూవీకి త్రిష దూరం

**కమల్, రజనీ సినిమాను తిరస్కరించినట్లు వార్తలు**




వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు నటి త్రిష. ఇప్పుడు ఆమెకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అగ్ర కథానాయకులు కమల్ హాసన్ – రజనీకాంత్ కలిసి నటిస్తోన్న చిత్రంలో ఆమెను ఎంపిక చేసినట్లు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం కోసం ఆమె భారీగా పారితోషికం తీసుకోనున్నట్లు కూడా ఎన్నో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే, తమిళనాడు ఎన్నికల ఫలితాల అనంతరం త్రిష సినిమాల ఎంపికల్లోనూ ఎన్నో విషయాలు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులోభాగంగానే ఈ సినిమా కోసం ఏకంగా రూ.12 కోట్లు ఆఫర్ చేసినప్పటికీ ఇందులో నటించేందుకు ఆమె సుముఖత చూపించడం లేదని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. కమల్ హాసన్ – రజనీకాంత్ 46 ఏళ్ల తర్వాత కలిసి నటిస్తుండడంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరిలో ఆసక్తి నెలకొంది. వీరి స్థాయికి తగినట్లే అగ్రకథానాయికను ఎంపిక చేయాలని టీమ్ త్రిషను తీసుకోనుందని గతంలో వార్తలు వచ్చాయి. భారీ పారితోషికం ఆఫర్ చేసినప్పటికీ ఆమె దీన్ని రిజెక్ట్ చేయడం వెనక బలమైన కారణం ఉందని టాక్. ఈ సినిమాను ఉదయనిధి స్టాలిన్‌కు చెందిన రెడ్‌జెయింట్ నిర్మాణసంస్థ తెరకెక్కించడంతో ఆమె తిరస్కరించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. అసలు త్రిష ఈ ప్రాజెక్ట్‌లో నటిస్తున్నారా లేదా అనే దానిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇక తాజాగా 'వీరభద్రుడు'లో లాయర్ ప్రీతిగా మెప్పించారు త్రిష. ప్రస్తుతం చిరంజీవికి జోడీగా 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ ఫిల్మ్‌గా రూపొందుతోంది.

## క్రమశిక్షణ కలిగిన నటుడు విజయ్: మాళవిక



కోలీవుడ్ అగ్ర కథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్‌పై నటి మాళవిక మోహనన్ ప్రశంసలు కురిపించారు. విజయ్‌తో కలిసి మాస్టర్ సినిమాలో నటించిన ఆమె ఆయనతో తనకున్న స్నేహం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఆ షూటింగ్‌లోనే విజయ్‌ను తొలిసారి కలిసినట్లు చెప్పారు. మాస్టర్' సినిమా మొదటిరోజు షూటింగ్‌లోనే చాలా కష్టమైన సీన్ చేయాల్సి వచ్చింది. నా డైలాగ్స్ మీదే దృష్టిపెట్టాను. ఆయన మాత్రం ఎలాంటి కష్టమైన సీన్‌లో నటించాల్సి వచ్చినా చాలా ప్రశాంతంగా ఉంటారు. ప్రతి విషయాన్ని గమనిస్తూ పూర్తిగా పని పైనే ఫోకస్ చేస్తారు. చాలా సరదాగా ఉంటారు. ఎప్పుడు అవసరం వచ్చినా ఫోన్ చేయగలిగే స్వేచ్ఛ ఇచ్చారు. అంత పెద్ద స్టార్ అయినప్పటికీ అలా అందుబాటులో ఉండడం చాలా గొప్ప విషయం అని చెప్పారు. విజయ్ క్రమశిక్షణ తనపై ప్రభావం చూపిందని ఆమె అన్నారు. 'మోహన్‌లాల్, రజనీకాంత్, విజయ్ లాంటి సీనియర్ నటుల సినిమాల్లో పనిచేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఉదయం 7 గంటలకు కాల్‌షీట్ ఉంటే 6:55కే సెట్స్‌లో ఉంటారు. అలాంటి వారి వల్ల నిర్మాతలకు డబ్బు వృథా కాదు అని తెలిపారు. 'మాస్టర్' సినిమాలో విజయ్‌తో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం రాలేదని సరదాగా ఇప్పటికీ ఆయనతో చెబుతుంటానని మాళవిక నవ్వుతూ చెప్పారు.

## విడాకులు వచ్చే వరకు నటించను

**తనపై ట్రోల్స్ రావడంపై కన్నీటి పర్యంత అయిన జయం రవి**

తాను ఎన్నో రోజులుగా సహనంతో ఉంటున్నానని.. వ్యక్తిగత విషయాల ఎక్కడా మాట్లాడలేదని నటుడు జయం రవి అన్నారు. ఇప్పుడు మాట్లాడాల్సిన సమయం వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై ఆయన మీడియా ముందు మాట్లాడుతూ...తన పిల్లలకు కూడా తనని దూరం చేశారని కన్నీరు పెట్టుకున్నారు.

ఇంతకాలం నా వ్యక్తిగత జీవితాన్ని మీతో పంచుకోనందుకు క్షమించండి. విడాకులు వచ్చే వరకూ నా సినిమాలు ఏవీ విడుదల కావు. అప్పటి వరకూ నేను కూడా నటించలేను. నాకు జరిగిన అవమానాలు ఇక భరించడం నా వల్ల కాదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూసేవారు ఆపేవరకూ నేను నటించలేను. ఆఫీసులోనే ఉంటాను. రండి.. ఎంతగా ఇబ్బందిపెడతారో పెట్టండి. ఇకపై నేను మౌనంగా ఉండాలని అనుకోవడం లేదు అంటూ ఎమోషన్ అయ్యారు. నాకు విడాకులు వస్తాయా.. రావా అనేది పక్కన పెడితే నాపై జరుగుతోన్న ట్రోలింగ్ నన్ను బాధిస్తోంది.

## నాలుకపై కనిపించే రంగు, మచ్చలను బట్టి ఎలాంటి వ్యాధులు ఉన్నాయో ఇలా చెప్పవచ్చు

మన శరీరంలో ఏదైనా సమస్య ప్రారంభమైతే ముందుగా కొన్ని చిన్న సంకేతాల రూపంలో కనిపిస్తుంది. ఇలా సంకేతాలను చూపించే వాటిలో నాలుక కూడా ఒక ముఖ్యమైన సూచికగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాలుక రంగు, పైపొర, ఆకారం, మచ్చలు వంటి మార్పులు శరీర ఆరోగ్య పరిస్థితిపై సంకేతాలు ఇవ్వగలవని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా నిర్లక్ష్యం చేసే ఈ మార్పులు కొన్నిసార్లు పోషకాహార లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చని చెబుతున్నారు. ఆరోగ్యకరమైన నాలుక సాధారణంగా లేత గులాబీ రంగులో ఉంటుంది. ఇది సరైన పోషకాహారం, తగినంత నీరు తీసుకోవడం, మంచి నోటి పరిశుభ్రతను సూచిస్తుంది. పలుచని తెల్లటి పొర ఉండటం సహజమని నిపుణులు చెబుతున్నారు.

### ఐరన్, విటమిన్ బి12 లోపం ఉంటే..

నాలుక చాలా పలుచగా లేదా తెల్లగా కనిపిస్తే అది ఐరన్ లోపం, విటమిన్ బి12 కొరత లేదా రక్తహీనతకు సంకేతం కావచ్చు. కొన్నిసార్లు దీర్ఘకాలిక అలసట లేదా శరీరంలో శక్తి లోపాన్ని కూడా ఇది సూచిస్తుందని చెబుతున్నారు. నాలుకపై మందమైన తెల్లని పొర కనిపిస్తే అది నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం, డీహైడ్రేషన్, ధూమపానం వంటి కారణాలతో అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాగే ఫంగల్ ఇన్ఫెక్షన్, ఐరన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి సమస్యలకు కూడా ఇది సంకేతం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నాలుకపై పసుపు రంగు పొర కనిపించడం సాధారణంగా మృత కణాలు, బ్యాక్టీరియా లేదా ఆహార అవశేషాలు పేరుకుపోవడం వల్ల జరుగుతుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609